(అం): ముక్కంటి - అలపదిమోముల వేలుపు - చౌవంచ మోముల సాహెబు - మినుసిగదయ్యంబు - మినుజొట్టుదేవర - విన్నిగదునేదు - మిత్తి మిత్తి - వై॥ మిత్తిగొంగ - నింగిసిగ- గట్టువిల్తుఁడు-కఅకంఠుఁడు-కరకంటుఁడు- వై॥ గ్రా॥ తిగకంటి-మిక్కిలి కంటిదేవర-జేసికన్నామి-జేసికంటివేల్పు-కిత్తి కంటివలంతి - మంచేమలల్లుఁడు- వలిమలల్లుఁడు - కొండవీటి జంగము - గుజ్జే వేలుపు తండ్రి - గుజ్జేవేల్పు తండ్రి-మరుగొంగ - వలరాజాసూదు - వినువాఁక మోపరి - మిన్నువాఁకతాలుపు - మిన్నేటి తాల్పు - జేక్కులదొరనేస్తి - జేక్కులఱేని చెలికాఁడు - బూచులయెకిమీఁడు - పునుకదారి- పునుకతాల్పు - గాములదొర - విసపుమేతరి - జేన్నంపువేఁటకాఁడు - బుడుతనెలతాల్పు - గిబ్బరౌతు - వెలియాలపోతురౌతు - తోలుదాలుపు- ముమ్మొనవాలుదాల్పు - వెండికొండదునీఁడు - జోళువాగుబ్బలి విలుకాఁడు - గట్టువిల్దారి - జేన్నంపుఁ బగవాఁడు- పాదల గింజెముదాల్పు- నెలతాల్పు - నెలదారి - ముమ్మొనవాల్దంట - ముమ్మొనయలుఁగుమేటి - ముక్కోటి కలకంటి - తిగప్రోలివేఁటకాఁడు - కప్పుమైదువపెనిమిటి - సత్తిరా - వేల్పు దణిఁగన్నతఁడు - గుజ్జెకొమరులకు తండ్రి - జేడదారి - తెలివేల్పు - చిచ్చుటకంటి- సెఁగకంటిజోఁదు - కుత్తుక కందువాఁడు - ఎత్తులకెకిమీఁడు - గిత్తతత్తడిఱేఁడు - జేముకంట - మిత్తిసూఁడు - మూరెంచి వెరసిమోములతుపాసి - కడలి బత్తిలికదునె దారి - చిలువదారి - పునుక చేట్టులదణి - పున్కలదారి - లిబ్బిదొరచెలి - మరునిసూఁడు- జాబిలితాలుపు - విడిముడిగల వేలుపుచెలి - మినుసిగవేల్పు - జేడముడి జంగము - ఏను మొగముల సాహెబు - బూచేలసామి - మడికాసుమలఱేడు - తొడుకుసామి - వేల్పుటేటి మగందు - ముమ్మొనకత్తిజోదు - మేలిమిగట్టు విల్మేటి - కొండమల్లయ్య - తిగప్రోలుదాయ - నల్లమైదువగేస్తు - నాపకుత్తుకదంట - చిలువతాలుపు.

తత్స - శివుఁడు (అ) పశుపతి (ఇ) శంభువు - శంభుఁడు (ఉ) ఆదిభిక్షువు.

బ్రహ్మమూర్ధధృత్తు (త్) శూలి మేరుధన్వుఁడు-(న్) అగ్నిదృక్కు-కృత్తి-వాసుఁడు - (స్).

౨౧. అతలలోకమునందలి శివుఁడు

(సం): వైద్యనాథః - పు॥.

౨౨. యజమానరూపుఁడైన శివుని మూర్తి

(సం): హోత్రీ - స్త్రీ॥.

౨౩. శివుని హస్తము

(సం): వల్లూరం - న॥.

౨౪. శివుని ఫాలనేత్రము

(సం): బోధివాలకః - పు॥ కికీదివిః. (ఆం): మిక్కిలికను - మిక్కిలికన్ను.

౨౫. శివుని అగ్నినేత్రము

(ఆం): ఎఱగన్ను - ద్వ.

౨౬. అగ్నిజనించిన శివునిఫాలనేత్రము

(ఆం): పొగకన్ను.

౨౭. శివునిజటాజూటము

(సం): కపర్దః - పు॥. (ఆం): తత్స - కపర్దము (అ).

౨౮. శివుని తల

(సం): ఉః - పు.

౨౯. శివుని కత్తి

(సం): పరాజితః - పు॥ వజ్రహాసః. (ఆం): తత్స - పరాజితము - (అ).

౩౦. శివుని విల్లు

(సం): పినాకః - పు॥ అజగవం - న॥ అజీగవః- అజగావః- పు॥ కల్కః- యుగ్యం- న॥.

(ఆం): తత్స - పినాకము (అ).

౩౧. శివుని డాలు

(సం): చంద్రపుచ్ఛం - ఆతంకం. (ఆం): తత్స - చంద్రపుచ్ఛము. (అ).

౩౨. ఖట్వాంగమనునస్త్రము

(సం): సుఖం - న॥ ఘుణః - పు॥ (సుఖం ఘుణః - పాంశులః).

(ఆం): తత్స - సుఖము (అ).

౩౩. త్రిశూలము

(సం): త్రిశూలం - మహితం - పిచ్ఛం - న॥ ప్రభంజనః - పు॥.

(ఆం): నుడివోనలుఁగు - ముమ్మొనవాలు - తత్స - త్రిశూలము. (అ).

౯౪. శివుని శంఖము

(సం) : విమోహనః – పు॥ సుందరద్వేషీ-న్, పు॥.

౯౫. శివునిపట్టణము

(సం) : విశ్వప్రభః – పు॥ మహోదయం – న॥ యశోవతీ – ఆకరీ – స్త్రీ॥.

(ఆం) : తత్స-విశ్వప్రభము (అ. పు.) మహోదయము, (అ.న.) యశోవతి (ఈ).

౯౬. శివునిసభ

(సం) : విఘట్టినీ – స్త్రీ॥. (ఆం) : తత్స – విఘట్టిని (ఈ).

౯౭. గణములు

(సం) : ప్రమథాః – పు॥. (ఆం); తత్స – ప్రమథులు.

౯౮: గురునాథుఁడు మొదలుగాఁగల శివుని సహచరములైన భూతములు

(సం) : పిశాచకః – పు॥.

౯౯. సప్తమాతృకలు

(సం) : మాతరః – బ. స్త్రీ ॥బ॥.

౧౦౦. సప్తమాతృకలపేళ్లు

(సం) : బ్రాహ్మీ – మాహేశ్వరీ – కౌమారీ – వైష్ణవీ – వారాహీ – ఇంద్రాణీ – చాముండా – స్త్రీ॥ (ఇవి పర్యాయ పదములు కావు. వైయజన్తిలో చాముండకు బదులు నారసింహీ యని యున్నది.)

(ఆం) : తత్స – బ్రాహ్మి – మాహేశ్వరి – కౌమారి – వైష్ణవి – వారాహి – ఇంద్రాణి – చాముండ – (అనెడువారు).

౧౦౧. ఐశ్వర్యము

(సం) : విభూతిః – భూతిః – స్త్రీ॥ ఐశ్వర్యం – న॥ విష్వక్॥

(ఆం) : కలిమి – సిరి – వై॥ పదవి – దే॥ తత్స – ఐశ్వర్యము (అ) విభూతి. (ఇ)

౧౦౨. ఐశ్వర్యములు

(సం) : అణిమా – మహిమా – గరిమా – లఘిమా – ప్రాప్తిః – స్త్రీ॥ ప్రాకామ్యం– ఈశత్వం – వశిత్వం – న॥ (అనునవి ౮).

౧౦౩. శివుని శక్తులు. ౮.

(సం) : వామా – జ్యేష్ఠా – శివా – రౌద్రీ – చిత్తోన్మాదకరీ – సుఖా-కాళీ – కళే బరా – భూతదమనీ – (అనునవి).

౧౦౪. శివుని గుణములు

(సం) : జ్ఞానం – వైరాగ్యం – ఐశ్వర్యం – తపః – స్॥ సత్యం – న॥ క్షమా – ధృతిః – స్త్రీ॥ స్రష్టృత్వం – న॥ ఆత్మసంబన్ధః – పు॥ అధిష్ఠాతృత్వమ్ – న॥ (అనునవి ౧౦)

౧౦౩. శివునివాహనము

(సం) : భృంగి – న్॥ భృంగిరిటః – భృంగిరీటః – శలః–నాడీదేహః–పు॥చర్మీ–న్॥.

(ఆం) : వెలిగిబ్బ – తెలిగిబ్బ – జేడముడి దారిగుఱ్ఱము.

తత్స – భృంగిరిటుఁడు. (అ) భృంగి – (న్).

౧౦౪. భేలుకుఁడు (శివుని సేవకుఁడు)

(సం) : భేలుకః – కృతాలకః – పు॥. (ఆం) : తత్స – భేలుకుఁడు.

౧౦౫. నంది (శివుని ద్వారపాలకుఁడు)

(సం) : నందీ – న్॥ నందికేశ్వరః – తాండవతాలికః – శాలంకాయనః – తుండీ – న్॥ పు॥.

(ఆం) : తత్స – నందికేశ్వరుఁడు (అ) నన్ది. (న్).

౧౦౬. కూశ్మాండుఁడు (శివుని హాస్యగాఁడు)

(సం) : కేలికిలః – కూశ్మాండకః – గణపతి ప్రియః – పు॥.

(ఆం) : తత్స – కూశ్మాండకుఁడు – (అ).

౧౦౭. పార్వతి

(సం) : ఉమా – కాత్యాయనీ – గౌరీ – పార్వతీ – కాళీ – శ్యామలా – హైమవతీ – ఈశ్వరీ – ఈశ్వరా – శివా – భవానీ – రుద్రాణీ – శర్వాణీ – మృడానీ – శాంభవీ – మంగళా – సర్వమంగళా – కల్యాణీ – శుభంకరీ – అపర్ణా – దుర్గా – చండికా – చండీ – అంబికా – ఆర్యా – దాక్షాయణీ – దక్షకన్యా – గిరిజా – మేనకాత్మజా – శక్తిః – సింహరథా – సతీ – హిండీ – వారాలికా – శిఖరవాసినీ – కోట్టవీ – బాభ్రవీ – కైటబీ – కైటభా – యాదవీ – కర్బురీ – భ్రామరీ – బర్హిధ్వజా – కాలంజరీ – శైలేయీ – గణనాయికా – ఏకానంశా – దృషద్వతీ – తామసీ – గౌతమీ – ఈశానీ – ఈశీ – రౌద్రీ – అద్రిజా – మహాదేవీ – రేవతీ – షష్ఠీ – గౌతమీ – వాభ్రవీ – సతీ – అపరుజా – జారీ – శండిలీ – వారుణీ – హిమా – శతముఖీ – యోగినీ – పరమేష్ఠినీ – సునన్దా – నన్దినీ – నన్దా – నన్దయన్తీ – కలాపినీ – కాలరాత్రీ – మహారాత్రీ – రక్తదన్తీ – ఏకపాటలా – ఏకపర్ణా – భద్రకాళీ – మహాకాళీ – కరాలికా – వింధ్యవాసినీ – మందరవాసినీ – కాంతారవాసినీ – మలయవాసినీ.

(ఆం) : కలికొండనిల్లాలు – కలికొండరాణి – ముక్కంటి వెలఁది – అగ్గి కనువాని వెలఁతుక – గట్టురాచూలి – గట్రాచూలి – గట్లరాయనిపట్టి – వలిమల కూతురు – ఏనుఁగుల గొంగతత్తడి నెక్కుదంట – సింగపుఁ దేంజిగల చాన – సామి సామేనిఁ జేకొన్న చాన – సింగము నెక్కుదంట – జంగము తల్లి –

గట్లిచేని బిడ్డ - గట్టురా కొమరిత - కటిచేడియ - కప్పుముత్తెదువ - కప్పు టిల్లాలు - మగనియందపుమేనఁ దగిన మగువ - వెనకయ్యతల్లి - సామితల్లి - సత్తి - వై॥ లచ్చిసెచ్చెలి - కల్వలదొరదారి - పెనిమిటి సామేనఁ బెనఁగొన్న గేస్తురాల్ - సామిమెయిపాల్గొను ముద్దియ - దుగ్గ - వై॥ దుగ్గి - వై॥ చండి - వై॥ అమ్మిక - వై॥ బూచులదొరసాని - మలయమ్మ - జిగిబొబ్బమెకము జక్కిగల కొమ్మ - కొదమ సిఁగమెక్కు కొన్నజంత - పుడమి తాలుపులరా బిడ్డ.

తత్స - ఉమ - (అ) శక్తి (ఇ) గౌరి (ఈ).

౧౧౦. పృథివీమూర్తియైన శివునిభార్య

వికేశీ - సీ॥. (అం) : తత్స - వికేశి - (ఈ).

౧౧౨. చాముండ. పార్వతియొక్క దాసి

చండముండా - చాముండా - చర్చా - మార్జార కర్ణికా - కర్ణమోటీ - మహాచండీ - మహాగంధా - కపాలినీ - సీ॥ మార్జారకన్యకా.

౧౧౧. వినాయకుఁడు

వినాయకః - విఘ్నరాజః - విఘ్నేశః - విఘ్నహారి - న్॥ ద్వైమాతురః - గణాధిపః - గణాగ్రణీః - ఈ॥ ఏకదంతః - హేరంబః - లంబోదరః - గజాననః - కరిముఖః - వక్రతుండః - పృశ్నిశృంగః - ద్విదేహః - మూషికాంచనః - ఆఖువాహః - ధుంఢిః - పు॥ హస్తిరాజః - ఆఖుయానః.

ఇద్దరు తల్లుల ముద్దుబిడ్డఁడు - పని చెఱుపుల దొర - చేట చెవులవేల్పు - చేట వీనులదణి - సీవిరి చెవిదాల్పు - వంకర తొండంబువాఁడు - ఏనుఁగు మొగముసామి - ఏనుఁగుమొగంబు దేవర - గబ్బుచెక్కిళ్ల మెకముమోము గలసామి - పాపజేంటెముల మేటి - చిలువజేంటెముల మేటి - మ్రొక్కువారలపనుల్ జెక్కచేసెడుసామి - గఱికపూజలమెచ్చు గబ్బివేలుపు - ముక్కంటి పండులమెక్కెడితిండీడు - ముక్కంటిగారాబు ముద్దుపట్టి - ముక్కంటి తొలిపట్టి - పెద్దకడుపువేల్పు - పిళ్లారి - కుడుము దాలుపు - కుడుముల తిండికాఁడు - కలుఁగు లాయపుఁదేజిబలుసిపాయి - కొక్కుతేజిరౌతు - గుజ్జువేలుపు - గుజ్జువేల్పు - ఒంటికొమ్ము దేవర - మొట్టికాయల మెప్పు - గొప్పబొజ్జగలాఁడు - పెద్ద కడుపు వేలుపు - బొజ్జ దేవర - గుంజిళ్లు పెట్టించే కొనుమేటి - ఒంటి పల్లుదొర - జేమలి తల్లులబిడ్డ - పెద్ద మెయి ప్రోడ - గొప్పమెయిప్రోడ - మొదటి వేలుపు - వెనకయ్య - వై॥ పుంజొదారి పెద్ద - కొక్కురౌతు - ప్రేబొజ్జదేవర - కొక్కురవుతు - చిలువజేంటెపు మేటి - కోడిచెక్కెపువానన్న - పగడపంటి దొర - బొరియపాగా జేక్కివరరౌతు.

తత్స - వినాయకుఁడు - (అ) గణాధిపతి - (ఇ) గణాగ్రణి - (ఈ) విఘ్నహారి - (న్).

౧౧౨. వీరభద్రుఁడు

(సం) : వీరభద్రః - దేవాజః - పు॥ శరభః. (అం): తత్స - వీరభద్రుఁడు-(అ).

౧౧౩. కాలభైరవుఁడు

(అం) : దిస్సమొలవేల్పు.

౧౧౪. కుమారస్వామి

(సం) : కార్తికేయః - మహాసేనః - శరజన్మా - న్॥ షడాననః - షణ్ముఖః - పార్వతీనందనః - స్కందః - సేనానీః - ఈ॥ అగ్నిభూః - ఊ॥ పావకిః - గుహః - బాహులేయః - తారకజిత్ - త్॥ విశాఖః - శిఖివాహనః - షాణ్మాతురః - శక్తిధరః - శక్తిమాన్ - త్॥ కుమారః - క్రౌంచదారణః - స్వామీ - న్॥ సిద్ధసేనః - బాలచర్యః - కృకవాకుధ్వజః - ద్వాదశలోచనః - శరజః - తారకారిః - మహాతేజాః - స్॥ శక్తిపాణిః - వైజయన్తః - గాంగేయః - గౌరేయః - బ్రహ్మచారీ - న్॥ మహౌజాః - స్॥ బ్రహ్మగర్భః - సుబ్రహ్మణ్యః - నీలదంష్ట్రః - క్రౌంచారిః - కుక్కుటధ్వజః-పు॥.

(అం) : పెనుఁబాపకవణంబుఁ దినువారువము రౌతు - చిలువలఁ బోనంపుఁ బులుఁగురౌతు - గట్టుల యెకిమీని పట్టి పట్టి - తెల్లుకానుపు - తెల్లు చూలు - తెల్లుచూలి - అరబారతల్లుల యరిది బిడ్డ - ఆర్గురు తల్లుల కొమరుఁడు - ముద్దుగల తల్లుల కానుపు - గాడుసంగడి కానికొడుకు - పుంజుదాలుపు - పుంజుడాల్ - వేలుపుల రేనిదళవాయి - ఇత్తెగమోముల బలియుఁడు - జేంట ముమ్మోములదంట వేల్పు - దుగతిగవాయి - కొంచే గుబ్బలిప్రక్కలించిన బలుదిట్ట - బార చేతులుగలాఁడు - రెండారు చేతుల దండిమగఁడు - వేలుపులమూఁక పేరిటి వెలఁదిమగఁడు - వేల్పుల మూఁక తీగ పేర్మగునలజేఁడు - వేల్పుల దళవాయి - వేల్పుగమికాఁడు - వేల్పుగమిదునేదు - వెనకయ్య వెనుకయ్య - వెసకయ్య వెనుకవాఁడు - అడుగుకైదువు పుల్గుపడగదునేదారి - సత్తి బూనువలంతి - సత్తిగలాఁడు - రిక్క రక్కసుమిత్తి - రిక్కనల్ల గ్రోల్పగతుఁడు - గట్ల యేలికమను మఁడు - కప్పుతెలినమేటి కొమరుఁడు - వేలుపుశేటి సవతి కొడుకు - ముద్దయ్య - కందుఁడు - వై॥ కొమరుఁడు - వై॥ కొమరుసామి - వై॥ సెగపాఁపఁడు - గుజ్జె సయిదోఁడు - కొంచేమల మాపరి - కొంచేమలఁ గొట్టిన జాణఁడు - నెమ్మి హుమాయిరౌతు - బారకయిపోటరి - సామి - వై॥ విప్పుగన్ను మొత్తము పడవాలు - తీఁగపేరి కల్కిమగఁడు - నెమిలిం బయికొన్న మనీఁడు - బారచేతులుగన్న పాదుసా - అడుగు వాల్పులుఁగు

దాల్వరి - సత్తిగలుగుమేటి - వెలిచేలిమల మనుమఁడు - గాడ్పుగమికాని పడఁతి పట్టి - ఇత్తిగతల్లుల పొత్తుల బిడ్డ - నెమ్మిరౌతు - ఆరోమ్రము లోమ్ముదంట - వెనుకొంచేగట్టు కొట్టిన దిట్ట - గాడుపు చెలికాడుకు - చేకక్కతోల్వేల్పుగొంగ.

తత్స - కుమారుఁడు - (అ) పావకి - (ఇ) సేనాని - (ఈ) అగ్నిభు (ఊ) తారకజిత్తు - శక్తిమంతుఁడు - (త్) స్వామి - శరజన్ముఁడు (న్).

౧౧౫. కుమరస్వామి సేవకుఁలు

(సం) : శాఖః - విశాఖః - నైగమేషః - పు॥ (ఇవి పర్యాయపదములు కావు.)
(ఆం) : తత్స - శాఖుఁడు - (అ.)

౧౧౬. కుమరస్వామివాహనమైన నెమలి

(సం) : పరవాణిః - పు॥ (ఆం) : తత్స - పరవాణి.

౧౧౭. ఇంద్రుఁడు

(ఆం) : ఇంద్రః - మహేంద్రః - మరుత్వాన్ -మరుతః - మఘవా - న్॥ బిడౌజాః - స్॥ పాకశాసనః - పాకాంతకః - వృద్ధశ్రవాః - స్॥ శునాసీరః - పురుహూతః - పురందరః - జిష్ణుః - లేఖర్షభః - దేవరాజః - సురగ్రామణీః - ఈ॥ శక్రః - శతమన్యుః - దివస్పతిః - నాకనాథః - నాకేశః - సుత్రామా - న్॥ గోత్రభిత్ - ద్॥ అద్రిభిత్ - ద్॥ వజ్రీ - న్॥ దాల్మి - న్॥ వజ్రపాణిః - వాసవః - వృత్రహా - న్॥ వృషా - న్॥ వాస్తోష్పతిః - సురపతిః - బలారాతిః - శచీపతిః - జంభభేదీ - న్॥ హరిహయః - హరివాహనః - కపిలాశ్వః - స్వారాట్ - జ్॥ నముచిసూదనః - సంక్రందనః - దుశ్చ్యవనః - తురాషాట్ - హ్॥ మేఘవాహనః - ప్రాచీనబర్హిః - ష్॥ అహిహా - పృతనాషాట్ - హ్॥ పులోమజిత్ - ద్॥ పులోమారిః - ఆఖండలః - సహస్రాక్షః - ఋభుక్షాః - న్॥ కౌశికః - వరాణః - యాగనేమిః - హరిః - వరక్రతుః - తపస్తంకః - తపస్తక్షః - ప్రాచీపతిః - దల్మిః - అప్సరోనాథః - సుద్యౌః - ఓ॥ శతమఖః - శతక్రతుః - పర్జన్యః - వాస్తుపతిః - జగత్పతిః - మరుత్పాలః - పురుదంసాః - స్॥ ఐరావణాధిపః - పు॥ హరివాన్ - త్॥ ఊర్ధ్వధన్వా - న్॥ కారుః - జంభరిపుః - సితకుంజరః - భూరిశ్రవాః - స్॥ చిత్రరథః - యుధిష్ఠిరః - పరమన్యుః - విభీషణః - ఉగ్రధన్వా - న్॥ మేషాండః - ఖదిరః - మాహిరః - శయూచిః - వియునః - జయః - గౌరవస్కన్దికః - బన్దీకః - వారణః - దేవదుందుభిః - బాహుదంతేయః - వజ్రదక్షిణః - వృత్రారిః - సురాధిపః.

(ఆం) : చెట్టుపల్ దెగఁగట్లఁ గొట్టెడు జెట్టి-మలలచెట్టు పలుచెక్కలొనర్చు దిట్ట - నూఱుంచేలవాలుచే మించుజోదు - దుగబొట్ల పిఱఁది యైదుకనుంగవల

వేల్పు - జేడదారి యింటికోడి - ఇంతికొవుంజో - పాఱుతపసియింటి పంచే కోడి - ఒడలి చూపొడయఁడు - వేగంటి - ఎక్కుడు మొగుల్ గుల ప్రోడ - ఎత్తరంవు జెవుల తత్తడివజ్రీఁడు - నిక్కువీనుల జెక్కినెక్కు రౌతు - తెల్ల యేనుఁగునెక్కి తిరిగెడిదొర - తూరుపుదొర - తూర్పుదొర - తూర్పుమూ గానియేలెడుమనియకాఁడు - మొదటి దిక్కు సుబాదారి - జెమిలియేఁ బదుల జెన్నములు చేసిన మేటి - జెమిలి చౌవంచే పదులు జెన్నములు చేసినట్టి వేలుపు - నూఱు జెన్నముల సోమాసి - సోమాసులకుఁ దాపుసూ పుజాణ - సోమాసిపెట్టుఁ జెట్టు - పొట్టి తమ్ముఁడుగల యట్టి వేల్పు - పది పదంచేలబాఁకు దాల్చుదునీడుఁ-గుబ్బలిసూఁడు - కొండల ఱెక్కలుఁ గొట్టి నదణి- బాసవాల్దొల-వేల్పుఱేఁడు-విప్పుఱెప్పులఱేఁడు - అచ్చఱల్ ఱేఁడు-వెల్లగౌరు మావటీఁడు - తలంపు మానికముగలాండు-మైగనురా- నిలువెల్లఁ జూపులై వెలయువాఁడు-వినుప్రోల్ దొర - వింటిప్రోల్ దొర- మింటి ప్రోల్ సామి-పెట్టుమ్రాఁకుల వెలిగిడ్డిఁబెనిచిన దొర-మొయిలు జెక్కి- సామి- విన్మావువజీరు - వెల్లని గౌరకక్కఁడు - మబ్బురౌతు - మబ్బు జక్కిరౌతు - పటువాల్ ఱాయుండు - వెన్నునన్న - గుజ్జునన్న - కటిజేజేయన్న -చౌదంతియెకిమీఁడు - సురతాణి - వై॥ తూరుపుఱేఁడు. తత్స - ఇంద్రుఁడు - (అ) సురపతి (ఇ) జిష్ణువు (జిష్ణుఁడు) (ఉ) సుర గ్రామణి - (ఈ) స్వారాట్టు- (జ్) గోత్రభిదుఁడు(ద్) మరుత్వంతుఁడు - వజ్రభృత్తు (త్) వజ్రి - సుత్రాముఁడు- (న్) వృత్రహుఁడు, వృషుఁడు- (న్) తురాషాట్టు (హ్) వృద్ధశ్రవుఁడు - (స్) ప్రాచీనబర్హి - (ష్).

౧౨౦. శచి

(నం): పులోమజా - పౌలోమీ - శచీ - ఇంద్రాణీ - ఐంద్రీ - చారుధామా - న్॥ (రూ) చారుధారా - శతావరీ - రతిలోభా - సీ॥ జయవాహినీ.

(అం): సురతాణి-వై॥ తత్స -పులోమజ-(అ) ఇంద్రాణి. (ఈ) చారుధామ-(న్).

౧౨౧. జయంతుడు

(నం): జయదత్తః - జయః - జయంతః - పాకశాసనిః - ఐంద్రిః - వాసవిః-పు॥

(అం): తత్స - జయంతుఁడు. (అ) వాసవి. (ఇ).

౧౨౨. దేవసేన

(నం): దేవసేనా - సీ॥ జయస్త్రీ - సీ॥ (అం): తత్స - దేవసేన.

౧౨౩. ఇంద్రద్వారపాలకుఁడు

(నం): దేవనందీ - న్, పు॥

౧౨౪. ఇంద్రుని పట్టణము

అమరావతీ - అమరా - ఆమర్త్యా - అమరీ - వృషభాసా - సుఖాలయా - సుదర్శనా - వరాళీ - సురపురీ - నళినీ - స్త్రీ॥ సర్వతోభద్రః - పు॥
తత్స - అమర. (అ) అమరావతీ - (ఈ).

౧౨౫. ఇంద్రుని మేడ

వైజయంతః పు॥ (అం): తత్స - వైజయంతము.

౧౨౬. ఇంద్రుని పెక్కెము

జర్ఝరః - పు॥ (అం): తత్స - జర్ఝరము.

౧౨౭. ఉచ్చైశ్శ్రవము (ఇంద్రుని గుఱ్ఱము)

ఉచ్చైశ్శ్రవాః స్॥ వృషణశ్వః - శుభ్రాంగీ - న్॥ శ్వేతహయః - పు॥ అశ్వన్తరీ - నీలా.
వెల్లగుఱ్ఱము - తెల్లతేజి - తెల్లజక్కి - నిక్కువీనులమావు - నిక్కువీనుల హాలుమా - వినుమావు - చేదలుతేజి - వేగంటిజక్కి - వేల్పుదొరతేజి - వెలిజక్కి - వేల్పుమావు - జోలుపుట్టువు - నిక్కువీన్వారువము - తత్స - వృషణశ్వము. (అ) ఉచ్చైశ్శ్రవము.

౧౨౮. మాతలి (ఇంద్రుని గుఱ్ఱపురౌతు)

మాతలిః - మాకవిః - త్రిప్రః - పు॥
తత్స - త్రిప్పుండు - (అ) మాతలి. (ఇ)

౧౨౯. ఐరావతము (ఇంద్రుని యేనుగు)

ఐరావతః - ఐరావణః - అభ్రమాతంగః - అభ్రమువల్లభః - చతుర్దంతః - భద్రరేణుః - సుదామా-న్॥ హస్తిమల్లః - మదాంవరః - శ్వేతద్విపః - సదాదానః - పు॥ రాధన్తరిః - అభ్రనాగః - చతుర్దంష్ట్రః - సూర్యభ్రాతా - ఋ॥ అరిమర్దనః.
వెల్లయేనుఁగు - తెల్లగౌరు - చౌదంతి - వేల్పుగౌరు-వాసవాగ్గౌరు- మొదటిహత్తి - మబ్బురూపరి - చేదలయేన్గు - వేగంటియెక్కుడు - అడవిపుట్టువు - జాల్పుట్టువు.
తత్స - ఐరావతము-(అ) భద్రరేణువు - ఉ॥ సుదామ (న్).

౧౩౦. రథము

కౌతుకం - న॥ జైత్రః - అపరాజితః - పు॥.
తత్స - కౌతుకము.

౧౩౧. నందనము (ఇంద్రుని తోపు)

నందనం - నందం - కందసారం - మిశ్రకావనం - వృషణ్వసు - న్, న॥.
తత్స - నందనము. (అ) వృషణ్వసు (న్. న॥).

౧౩౨. క్రీడాస్థానము

(సం) : నందికా – స్త్రీ॥.   (ఆం) : తత్స–నందికం.

౧౩౩. రావణుని క్రీడాస్థానము

(సం) : అమరావతీ – స్త్రీ॥.

౧౩౪. ఇంద్రుని క్రీడాసరస్సు

(సం) : నందీసరః – స్, న॥.   (ఆం) : తత్స – నందీసరము.

౧౩౫. శంఖము

(సం) : ఝుంఝుకః – పు॥ త్రికటీ – లాటీ – స్త్రీ॥.
(ఆం) : తత్స – ఝుంఝుకము (అ) త్రికటి (ఈ)॥.

౧౩౬. కత్తి

(సం) : పరంజం – న॥ మండలం.   (ఆం) : తత్స. పరంజము.

౧౩౭. విల్లు

(సం) : అధనాశ్రం – న॥ మణిధనుః – ష్. న॥.
(ఆం) : తత్స – అధనాశ్రము.

౧౩౮. వజ్రాయుధము

(సం) : హ్రాదినీ – (పా) హ్రాదనీ – వజ్రం – పృ॥ కులిశం – భిదురం – భిదిరం – భేదురం – న॥ భిదుః – పవిః – స్వరుః – (పే) స్వరుః – (స్) శంబః – దంభోలిః – పు॥ అశనిః – పృ॥ శతకోటిః – పు॥ శతధారం –శతారం– న॥ గిరికంటకః – ఘద్రః – జంభారిః – వ్యాధావః – జసురిః – శక్రిః – దల్మిః – బభ్రిః – పు॥ త్రిదశాయుధం – న॥ ఆస్థికా – స్త్రీ॥.
(ఆం) : మలగొట్టుకత్తి – నూఱంచులవాల్ – కడిదలుగు – మగమానికపువాలు– మగజాతివాలు – జాతివాలు – తత్స – వజ్రము (అ) పృ. అశని – (ఇ. పృ) భిదువు – (ఉ) అస్థికా – (ఆ. స్త్రీ.) హ్రాదినీ – (ఈ. స్త్రీ.)

౧౩౯. విమానము

(సం) : విమానః – పృ – వ్యోమయానం – న॥ సుభద్రకః – పు॥.
(ఆం) : తత్స – విమానము. (అ).

౧౪౦. నారదుఁడు

(సం) : నారదః – వైధాత్రః – దేవబ్రహ్మ – న్॥ వీణాస్యః – కలహాశనః – పు॥
(ఆం) : ముళ్ళయతి – మిశ్ర॥ తగవులజేడదారి – పోరోగిరము తిండిపోతు – అరివేరపుఁదపసి – కయ్యపుఁదిండి – కలనతపసి – పోరుదిండి – వేలుపుజేడదారి.

౧౪౧. నారదాదులైనదేవర్షులు

(సం) : సురర్షయః.   (ఆం) : తత్స – సురర్షులు. (ఇ).

౧౪౨. దేవతలసభ

(సం): సుధర్మా - (పా) సుశర్మా - న్॥ దేవసభా - ఆ, సీ॥.

(అం): తత్స - దేవసభ. (ఆ) సుధర్మ - (న్).

౧౪౩. ఇంద్రునిసభ

(సం): నావికీ - సీ॥ ఝురా - సీ॥. (అం): తత్స - నావికి. (ఈ).

౧౪౪. అమృతము

(సం): పీయూషం - అమృతం - అమరాశనం - సముద్రనవనీతం - పేత్వం-న॥ సుధా - సీ॥.

(అం): అచ్చెరలకూఁడు - వేల్పులకూఁడు - వేలుపు బోనము - వేల్పుబోనము- చేవి.

తత్స - అమృతము. (అ) సుధ (ఆ).

౧౪౫. దేవనది

(అం): రతూః - వతూః - సీ॥. (అం): రతువు - (ఊ. సీ.).

౧౪౬. ఆకాశగంగ

(సం): మందాకినీ - వియద్గంగా - స్వర్ణదీ - సురదీర్ఘికా - శీతా - సీ॥ సోమ ధారా - స్వర్ణపద్మా - (సోమధారా - ఆకాశవాని స. శ. సం.).

(అం): వెన్నునడుగుసాప - పెరుమాళ్లడుగుబుగ్గ - కలకంఠుతలయేలు - విను వాఁక - మిన్నువాఁక - (రూ) మిన్వాక - మినువాఁక - చేదలువాఁక - తెలివాఁక - వెల్లివాఁక - తెలియేలు - వేల్పుటేలు - తాటి సిడమువాని తల్లి - తాటిటెక్కెము దణితల్లి-కూతురిబిడ్డ-కడలి వెలఁదుక - ముత్తోరి వద్రిమ్మరి - ముత్తెరువలాడి - మిన్నేలు - జేడదారి చెవిబుగ్గ - జడదారి చెవియూట - తాతపనఁటిపెల్లి - తెల్లు కానుపు సవతి తల్లి - పొండా మరలకుఁ బంట - బంగారు తామర పంటచేను - మిన్నుకొలఁకు - చిలువ సొమ్ముల జోగితలయేలు - తెప్పద్రేయని మూఁక మెప్పుకేళాకూళి.

తత్స - సురదీర్ఘిక. (అ) స్వర్ణది (ఈ).

౧౪౭. మేరుపర్వతము

(సం): మేరుః - సుమేరుః - హేమాద్రిః - రత్నసానుః - సురాలయః - కర్ణికా చలః - పు॥.

(అం): వేల్పుఁటయిల్లు - పుత్తడికురుప - పుత్తడిగుబ్బలి - వేవన్నెలపసిండిగట్టు- పసిండిగట్టు-వేలుపుగొండ - జేజేలగట్టు - పునుక కంచెమువాని విల్లు - సత్తిరావిల్లు - పొంగట్టు.

తత్స - సురాలయము. (అ) మేరువు. (ఉ.).

౧౪౯. దేవ వృక్షములు

(సం): మందారః - పారిజాతకః - సంతానః - కల్పవృక్షః - పు॥ హరిచందనం - వ్న॥.

(అం): చాగపుమ్రాఁకులు - తెఱగంటి మ్రానులు - తెల్లచెట్లు - తెఱగంటి మ్రాఁకులు - వెట్టుమ్రాఁకులు - మింటిచెట్లు.
(ఇవి మందారము మొదలగు దేవతా వృక్షములు) తత్స-మందారము మొ॰

౧౫౦. కల్పవృక్షము

(అం): జోల్మొలక - వేల్పులమ్రాఁకు - వేల్పుచెట్టు - వెల్లమ్రాను - వెలిమ్రాఁకు - తెల్లమ్రాను - ఈవులమ్రాను - బయలుచెట్టు - కడలికానుపు - వాఁడని పువ్వుల మ్రాను - (ఇవి కల్పవృక్షమని యొక్క చెట్టుకే పేళ్లని (ఏకవచనముతో) కొన్నింటఁ గలదు.)

౧౫౧. కామధేనువు

(సం): కామధేనుః - కామధుక్ - హ్॥ కామదుఘా - కామదా - సురభిః - స్త్రీ॥.

(అం): పుడుకుఁదొడుకు - జేజేగిడ్డి - వేలుపుల గిడ్డి - వెలిగిడ్డి - వెలిమొదవు-తెల్లమొదవు - ఈవులమొదవు - అడిగిన నొసఁగెడి యావు - చెదలు తొడుకు - విన్నుగిడ్డి - వింటిపసి - విన్మొదవ- వేల్పులపసి- వేలుపుటావు- పాల్కడలికాన్పు - కోర్కెలొసంగునావు - వెలికిలఁబడుపసి.
తత్స - కామదుఘ (అ) సురభి (ఇ) కామధేనువు (ఉ).

౧౫౨. దానిబిడ్డ నందినీధేనువు

(సం): నందినీ - సౌరభేయీ - స్త్రీ॥. (అం): తత్స - నందిని (ఈ).

౧౫౩. చింతామణి

(సం): చింతామణిః - పు॥.

(అం): చాగరతనము - ఈవులరతనము - తలఁపుమానికము - తలఁపుమిన్న - ద్వా॥ తలఁపురతనము- జేజేలమానికము- వినువారలమానికము -పుడుకుఁ గల్లు.
తత్స - చింతామణి. (ఇ).

౧౫౪. ఇంద్రుని యైశ్వర్యము

(సం): వృషణ్వసు - న॥.

౧౫౫. సనత్కుమారుఁడు (బ్రహ్మపుత్రుఁడు)

సం): సనత్కుమారః - వైధాత్రః - పు॥.
అం): తత్స - సనత్కుమారుఁడు (అ).

౧౫౬. పురోహితుఁడు

(సం): పురాజః - పు॥.

౧౫౭. అశ్వినీదేవతలు (దేవవైద్యులు)

(సం): స్వర్వైద్యౌ - అశ్వినీసుతౌ - అశ్వినౌ - ఆశ్వినేయౌ - నాసత్యౌ - నాసిక్యౌ - దస్రౌ - గదాగదౌ - యుజౌ - ద్వి॥ పు॥ వరవాహనౌ - యజ్ఞవహౌ - వరాంతకౌ - దేవవైద్యౌ - (ఇవి యన్నియు ద్వివచనములు).

(తె): తత్స - స్వర్వైద్యులు (అ).

౧౫౮. అప్సరసలు (దేవవేశ్యలు)

(సం): అప్సరసః - స్త్రీ॥ అప్సరాః - ఆ॥ అప్సరసాః - ఆ॥ స్వర్వానందాః - రతిమదాః - రతేమదాః - మదనోత్సవాః - సుఖదాః - సుమదాః - సుమదాత్మజాః - స్వర్గవేశ్యాః - స్వర్వేశ్యాః - స్త్రీ॥ సుగుదాః - (ఇవియన్నియు బహువచనములు).

(తె): అచ్చరలు - వై॥ వేలుపుమచ్చెకంటులు - వేల్పుచెలులు - వినువంజెలు - వినుమిటారులు - తెరగంటి యన్నులు,
తత్స - అప్సరసలు (ఆ).

౧౫౯. గంధర్వులు (దేవగాయకులు)

(సం): గంధర్వాః - దేవగాయకాః - పు॥ గాతవః - గాంధర్వాః - బ॥.

(తె): తత్స - గంధర్వులు (అ).

౧౬౦. యక్షులు

(సం): యక్షః - వటవాసీ - న్॥ తురగాయనః - పు॥ ఖాషేయః.

(తె): జక్కులు - వై॥.

౧౬౧. గుహ్యకులు

(సం): గుహ్యకాః - మాణిచరయః - ఇ॥ దేవజనాః.

౧౬౨. విద్యాధరులు

(సం): విద్యాధరః - కామరూపీ - న్॥ ఖేచరః - స్థిరయౌవనః - పు॥ద్యుచరః - సత్యయౌవనః.

(తె): తత్స - విద్యాధరుఁడు (అ) కామరూపి (న్).

౧౬౩. అగ్ని, నిప్పు

(సం): అగ్నిః - అగ్నిహోత్రః - వైశ్వానరః - వహ్నిః - వీతిహోత్రః - ధనంజయః - కృపీటయోనిః - జ్వలనః - జాతవేదాః - స్॥ తనూనపాత్-ద్, ప్న॥ భరణ్యుః - బర్హిః - స్॥ శుష్మా - న్॥(ప) బర్హిః శుష్మా - న్॥ కృష్ణవర్త్మా - న్॥ శోచిష్కేశః - ఉషర్బుధః - ఆశ్రయాశః - ఆశ్రయాశీ - న్॥ బృహద్భానుః - కృశానుః - పావకః - అనలః - రోహితాశ్వః - (పా) లోహితాశ్వః - వాయుసఖః - శిఖావాన్ - త్॥ శిఖీ - న్॥ శుంధ్యః - ఆశుశుక్షణిః - హిరణ్య

రేతాః-స్॥ హుతభుక్-జ్॥ సమంతుభుక్-జ్॥ దహనః - దర్హాః - తపుః- హవ్యవాహనః- హవ్యవాట్ - హ్॥ హవ్యవాహాః - సప్తార్చిః - స్॥ దమూనాః - స్॥ శుక్రః- మరుద్వాహః - చిత్రభానుః - అసితార్చిః - స్॥ విభావసుః - శుచిః - పచిః - భుజిః - ఘూసిః - వాశిః - ధస్మః - శుష్మః - శుష్ణః-సధిః- అంకతిః - అంచతిః - అప్పిత్తం - న॥ కుశాకరః - కషాకుః - వసుః - స్ఫుత్కరః - జుహూవాణః - ఈషిరః - తుషాగ్రహః - ఆశిరః - చ్ఛాగవాహనః - స్ప్రదాకుః - వృషాకపిః - స్వర్ణదీధితిః - సప్తదీధితిః - ఘృతదీధితిః - మంత్రదీధితిః - చతుశ్శృంగః - మందసానః - పర్పరీకః - కోసలః - హసనీమణిః - పేరుః - పీతుః - పీథః - మంత్రజివ్హః - సప్తజిహ్వః - సృగ్జిహ్వః - జ్వాలాజిహ్వః - సునసః -సాచిః - నాచికేతః - విశ్వప్సః - స్వాహానాథః - స్వధారమణః - మంత్రజిహ్వః - జ్యోతిః - మ్. పు॥ ధూమధ్వజః - రేట్ - జ్॥ తమోనుత్ - ద్॥ ద్యుః - ధువనః - కీలకః - ప్రాతిపదికః - శమీగర్భః - ద్రుమాశనః హోమిః - హేమకేలిః - హేమజ్వాలః -రయిష్ఠః - వాతసారథిః - సుశిఖః - సువనః- సుషిరః - సరణ్యుః - సర్వదేవముఖః - వసుప్రాణః - జాగృవిః - పాచనః - త్రిధామా - న్॥ ఉదర్చిః - వసురేతాః - స్॥ అర్చిష్మాన్ - త్॥ ధూమకేతుః - దురాపదః - చిరిః - వచతిః - సహరిః - సద్రిః - హవనః- హవః - భరథః - పు॥ తేజః - స్॥ అపాంపిత్తం - న॥.

(ఆం): అగ్గి - వై॥ అగిని - వై॥ నీటికానుపు - నీటినిసువు - నీటిబిడ్డఁడు - నీరుపాప - గాలిచెలి - గాలినెచ్చెలి - తెమ్మెరచెలి - అన్నితిండికాఁడు - అన్నింటితిండికాఁడు - అన్నిఁదినువాఁడు - కప్పుఁదెరువరి - కప్పుత్రోవరి - కప్పుఁదెరువుజాడ - కారిజాడకాఁడు - నల్లత్రోవగలాఁడు - అంటరానివేల్పు - జంటమోముల సామి - ఏడికవజీరు - తగరుబాబాసామి ఇఱువాయిజేఁడు - దుగమోములయ్య - దుగమోర పాదుసా - కిత్తు - కిత్తి - నిప్పు - నిప్పుక - అంటనివేల్పు - ముట్టఁగరాని బలియుఁడు - సతనాలుకల దునీఁడు - తిజంగలు సతనాలు కలదునేఁడు - తిగకాళ్ల దేవర - చిచ్చు - ఇంగలము - వినుమనుమఁడు - గాడ్పుపట్టి - నీటితండ్రి - వేల్పులమొగము - మబ్బుపూనిసువు - సెకజేఁడు - తగరురవు - తగరురవుతు - చేవుగంటి -(రూ) చౌగంటి- ద్వంజేంట మోములవేల్పు- గాడ్పునెచ్చెలి - దుగమోముదుండగీఁడు - అన్నింటితిండిపోతు - ఏడికతత్తడి నెరసాని - సతనాలుకల పాదుసా - తిగయడుగుజేఁడు - అంటగూడని వేల్పు.

తత్స - జ్వలనము. (అ) అగ్ని. (ఇ) బృహద్భానువు. (ఉ) హుతభుక్కు. (జ్)శిఖావంతుఁడు. (త్) తనూనపాత్తు(ద్)భర్హిశ్శుష్మ-శిఖి-శుష్మము(న్)

బర్హిస్సు - అసితార్చి (వ్) హిరణ్యరేతసుఁడు. (రూ) హిరణ్యరేతుఁడు.
(వ్) హవ్యవాట్టు - (హ్, పు॥).

౧౬౪. స్వాహాదేవి

(సం): స్వాహా - ఆగ్నాయీ - గభస్తిః - దహనప్రియా - స్త్రీ॥.
(ఆం): తత్స - స్వాహ. (అ) గభస్తి. (ఇ) ఆగ్నాయి. (ఈ)

౧౬౫. అగ్నిదేవుని లోకము

(సం): జ్వాలామాలః - పురోత్కటః - పు॥ పురజ్యోతిః - స్, న॥.
(ఆం): తత్స - జ్వాలామాలము. (అ).

౧౬౬. పట్టణము

(సం): తేజోవతీ - స్త్రీ॥. (ఆం): త్స - తేజోవతి. (ఈ).

౧౬౭. మేఁడ

(సం): భేగా - స్త్రీ॥. (ఆం): త్స - భేగ. (అ).

౧౬౮. శంఖము

(సం): పురజః - పు॥

౧౬౯. లయము (ప్రళయకాలము) నందలి అగ్ని

(సం.): సంవర్తకః - పు॥.

౧౭౦. పావకమనెడి నిప్పు

(సం): సంహారాఖ్యః - పు॥. (ఆం): తత్స - సంహారాఖ్యము (అ).

౧౭౧. లౌకికమైన నిప్పు

(సం): పావకః - పు॥.

౧౭౨. బడబాగ్ని నీరుచిచ్చు

(సం): ఔర్వః - బాడబః - బడబానలః - సలిలేంధనః - సంవర్తకః - కాకధ్వజః - వాణిజః - ఘోరధ్వనిః - పు॥ పాయముఖం - వడవాముఖం - న॥ కోశాతకీ - న్, పు॥.
(ఆం): నీరుచిచ్చే - నీర్చిచ్చే - వార్వపుటగ్గి.
తత్స - ఔర్వము. (అ) ఘోరధ్వని, (ఇ).

౧౭౩. కారుచిచ్చు దావాగ్ని

(సం): దవః - దావః - ద్రహః - భవఘస్మరః - భూతసంచారీ - న్॥ ఝుంఝుమః - సహారజా - దుర్ధః - వనవహ్నిః - పు॥ ప్రదాహ్యః - పోషకః.
(ఆం): కాఱ్చిచ్చే - ఎరగలి - (రూ) ఎరవలి.
తత్స - దవము. (అ) వనవహ్ని - (ఇ) ద్రుధువు. (ఉ) భూతసంచారి.

౧౭౪. యజ్ఞ సంబంధమైన అగ్ని

(సం): అపోనపాత్ - త్॥ పు॥ భూః - స్త్రీ॥ యజ్ఞాగ్నిః - పు॥ ఉద్భవః - పు॥.

౧౭౫. యాగాన్తమునందలి అగ్ని

(సం) : అన్నాదః - యాగాంతాంగ్నిః - పు॥ బహుః.

౧౭౬. దేవ సంబంధమైనది

(సం) : హవ్యవాహనః - పు॥.

౧౭౭. అశ్వమేధాశ్వము వెంటఁ గొనిపోఁబడు అగ్ని

(సం) : పథికృత్ - త్॥.

౧౭౮. దైత్య సంబంధమైనది

(సం) : సహరక్షాః - స్. పు॥.

౧౭౯. పితృసంబంధమైనది

(సం) : కవ్యవాహనః - పు॥.

౧౮౦. శుభకర్మలయందలి అగ్ని

(సం) : శోభనః - పు॥.

౧౮౧. వివాహ సంబంధమైనది

(సం) : మహిమాన్ - త్॥ బలదః.

౧౮౨. హోమాగ్ని. ప్రవర్గము

(సం) : ప్రవర్గః - పు॥.

౧౮౩. గర్భాధానాగ్ని

(సం) : మారుతః - పు॥.

౧౮౪. జాతకర్మాగ్ని

(సం) : అపసవ్యః - ప్రగల్భః.

౧౮౫. ఆధానాదులయందలి అగ్ని

(సం) : అహస్తానః - ఆవసథ్యః.

౧౮౬. వైశ్వదేవసంబంధమైన అగ్ని

(సం) : అద్భుతః - పు॥ పావకః.

౧౮౭. పాకయజ్ఞ సంబంధమైన అగ్ని

(సం) : సులభః - పు॥.

౧౮౮. నామకరణమునందలి యగ్ని

(సం) : పార్థివః - పు॥.

౧౮౯. అన్న ప్రాశనమునందలి అగ్ని

(సం) : శుచిః - పు॥.

౧౯౦. శాంతి కర్మయందలి అగ్ని. శుభకృత్తు

(సం) : శుభకృత్ - పు॥.

౧౯౧. పౌష్టిక హోమమునందలి అగ్ని. బలదము

వరదః - పు॥ బలదః.

౧౯౨. అభిచారము (సేతపొడి) హోమమునందలి అగ్ని

క్రోధాగ్నిః - పు॥.

౧౯౩. వశీకరణార్థమైన హోమమునందలి అగ్ని

వశకృత్ - పు॥.

౧౯౪. పూర్ణాహుతియందలి అగ్ని

మృడః - పు॥.

౧౯౫. లక్షహోమమునకు సంబంధించిన అగ్ని

అభీష్టదః - పు॥

౧౯౬. కోటి హోమసంబంధమగు అగ్ని

మహాశనః - పు॥.

(బ్రహ్మ వర్గమునందు యజ్ఞ విశేషసంబంధములైన మఱికొన్ని యగ్నుఁ పేళ్లను చెప్పెదము.).

౧౯౭. పీనుఁగులఁ గాల్చెడిది

క్రవ్యాత్ - ద్, పు॥ క్రవ్యాదః.

౧౯౮. ప్రేతాగ్ని

సవ్యః - పు॥.

౯. అపరకర్మ చేయువాఁడు పీనుఁగు ఱొమ్మున నుంచెడు నిప్పు

ధృతిః - పు॥ (ఆం): తలకొఱివి

౦. దుష్టమృగములు బెదరుటకును చలికాచుకొనుటకును వేసెడి మంటెగడి.

౨౦౧. ఇండ్లను దహించు మంట

అభ్యాదాహ్యః - గృహదాహాగ్నిః.

౨౦౨. అగ్నివిశేషము

సాహసః - పు॥.

౨౦౩. జఠరాగ్ని

హృచ్ఛయః - పు॥.

౨౦౪. అగ్నిమయము

చిచ్చేలు - వై॥.

౨౦౫. అగ్నిప్రసారణము

జెంగి.

౨౦౬. అగ్నిజిహ్వ

(సం): విశ్వమదా - స్త్రీ॥. (ఆం): తత్స - విశ్వమద (అ)

౨౦౭. అగ్నిజ్వాలలు. మంట

(సం): జ్వాలః - కీలః - పుం॥ అర్చిః - స్త్రీ, న॥ హేతిః - శిఖా - జ్వలకా-స్త్రీ॥ అగ్నిజారః - అగ్నినిర్యాసః - అగ్నివక్రజరాయుః- పు॥ జ్యోతిః - స్త్రీ,న॥ (ఇవియేఁడు - కాళీ - కరాళీ - మనోజవా - సులోహితా - సుధూమ్రవర్ణా - స్ఫులింగినీ - విశ్వరూపా - స్త్రీ॥ అని.)

(ఆం): తమట - దమట - మంట - ఏర్పు - సెక - సెగ - సెవ - సేకము-వై॥ కనలు.

తత్స - జ్వాలము. (అ. పు.) జ్వాల. (ఆ. స్త్రీ॥ హేతి. (ఇ) అగ్నివక్రజరాయువు. (ఉ) అర్చి.

తత్స - మనోజవ - (అ) కాళి - (ఈ).

౨౦౮. దీప్తజ్వాల ఎఱ్ఱమంట

(ఆం): ఎఱ్ఱమంట.

౨౦౯. పెద్దమంట

(సం): ప్రవర్గ్యః - నీలకః - పు॥ ఝులకా - స్త్రీ।.

౨౧౦. దహించెడి మంటలు

(ఆం): ఎఱ్ఱమంటలు - బ॥.

౨౧౧. అగ్నిజ్వాలలధ్వని

(సం): రటితం - న॥ రిటిః - రేటిః స్త్రీ॥

(ఆం): రెపరెప - తత్స-రటితము-(అ) రిటి. (ఇ).

౨౧౨. అగ్నిచ్ఛటలయొక్క ఉత్కారము

(సం): సంకారః - పు॥ (ఆం): తత్స - సంకారము.(అ).

౨౧౩. అగ్నియందలియధికప్రకాశము

(ఆం): కనకన.

౨౧౪. మిణుగురులు

(సం): స్ఫులింగః - త్రి॥ అగ్నికణః - సంకిలః - షడ్భాగః - పు॥ ఖద్గాంగః - అపుంజః - ముంజః.

(ఆం): మిణుఁగుఱులు - మినుఁగుఱులు - మిణుఁగులు - మిడుఁగులు - మిడుఁగురులు - అదరులు - నిప్పుకలి - నిప్పులు.

తత్స - స్ఫులింగములు. (అ). (ఈ పేళ్లను దిగ్వర్గములోఁ జెప్పెదము).

౨౧౫. వేఁడిమి

(సం): సంతాపః - సంజ్వరః - తాపః - అభితాపః - పు॥

ఆరాటము - ఆరటంబు - ఆరటము-ఆరాట-ఆవి-కాఁక-క్రాఁక - కాఁగుడు - క్రాఁగుడు-సెక - సెగ - సెవ - శెర్లు - మరుగుడు - కంది - కందు-ఉడుకు - తుందుడుకు - కెర్ల - గోవరు - తుకతుక - వేఁడి - వేడిమి - చెముఱుకు-వెచ్చన - వడ - (ఇది లోకములో సూర్యునివేడిమికే వాడుకగా నున్నది.)దగ - వగ - వంత - ఒఱపు - అక్కసము - ఉత్తలము - ఉదిల-కంది - కందు - కెర్ల - గోవరు.

తత్స - సంతాపము. (అ) మండ్రాటము - మల్లడి- వేంద్రము - సేకము-నలఁకువ - మఱుకువ - మఱుఁగుడు - చిచ్చు - ఒల్లఁబోక.

౨౧౬. మిక్కిలివేఁడి

చోషః - పు॥ (అం): కట్టావి. త్స-చోషము. (అ)

౨౧౭. కొఱవి(మంటలేనినిప్పు)

ఉల్కా - స్త్రీ॥ అలాతం - ఉల్ముకం - న॥ జ్వలదంగారః-పు॥ క్రముకః.
కొఱవి - కొఱకచ్చు. తత్స - అలాతము (అ) ఉల్క. (ఆ.)

౨౧౮. మంటతోఁగూడియున్నకొఱవి

సంకిలః. (అం): తత్స. సంకిలము. (అ)

౨౧౯. కాలిమిగిలిపొగసెడికట్టె

కడకొఱవి.

౨౨౦. కాలినకొయ్య

నిధావకః - పు॥ దగ్ధకాష్ఠం.

౨౨౧. నిప్పులు

అంగారః - అజ్ఝలః - కోకిలః - పు॥
[illegible]ల్లైలు - ఇంగలలు - ఎఱుపులు - ఐదారకలు - నిప్పులు - వైరవులు - వయిరవులు - వైరాలు - కణఁకు - ఇంగలము - వై॥ ఇంగిలము - అగ్గి - డిగ్గి - చిచ్చు - తెఱ - తెఱ్ఱ - ఐరుపు - నిప్పు - (తొలి ౯ శబ్దములు కొన్నిఁట బహువచనములుగ నున్నవి).
తత్స - అంగారము. (అ).

౨౨౨. నిప్పు (అంటుకొనుట) రవులుకొనుట

రవులుకోలు - (రూ) రాలుకోలు.

౨౨౩. మంటలేచుట

రగులుట.

౨౨౪. నిప్పుఅంటుకొనుట

రాఁజుట.

౨౨౫. బొగ్గులు

(సం): అంగారః - ఇంగాలః - శిభ్రికః - పు॥ కాశికా - స్త్రీ॥ కారికా - స్త్రీ॥ అగ్నివిట్ - శ్,॥ కోకిలః - పు॥.

(ఆం): బొగ్గు - నల్లత్స - ఇంగాలము, (అ) కాశిక. (ఆ).

౨౨౬. నిప్పుచెల్లారఁగాబొగ్గె యున్నకట్టె

(సం): అవక్షాణః - పు॥. (ఆం): త్స - అవక్షాణము. (అ)

౨౨౭. పొగచూలు

(సం): కాలికా - స్త్రీ॥.

౨౨౮. పొగ

(సం): ధూమః - (మంభః) - శిఖిధ్వజః - దహనకేతనః - పు॥ అగ్నిలింగం - న॥ ఖతమాలః - మరుద్వాహః - ఘననాభిః - నభోలయః - నమతః - కందరాలః - వ్యామః - భంభః - శ్వేతమాలః - కచమాలః - పు॥ శ్యానం - న॥ స్తరీ - స్త్రీ॥ మేఘవాహీ - వహ్నిలింగం - న॥.

(ఆం): పొగ - పొవ. త్స - ధూమము. (అ) ఘననాభి. (ఇ) స్తరి. (ఈ).

౨౨౯. (ఊఁదరకాయలు పండుటకును ఎలుకలులోనగునవి చచ్చుటకును వేయఁబడుపొగ)

(ఆం): ఊఁదర.

౨౩౦. ధూపము

(సాంబ్రాణిమున్నగుగంధ ద్రవ్యములచేత వాసింపఁబడిన పొగ. ఈపేళ్లను మనుష్యవర్గములోఁ జెప్పెదము. చూ. 1796).

(సం): ధూపః.

౨౩౧. అగరుపొగ

(సం): వలనమ్ - న॥.

౨౩౨. మసి (పాత్రముల కంటినపొగ)

(సం): వర్ణికా - మసీ - స్త్రీ॥ మసిః - పు॥ మషీ - స్త్రీ॥.

(ఆం): మసి.

౨౩౩. బూడిద

(సం): భూతిః - స్త్రీ॥ భసితం - భస్మ - న్॥ పార్ఘటం - అర్ఘటం - న॥ క్షారః - పు॥ రక్షా - స్త్రీ॥.

(ఆం): కరక - బూడిద - బూడిదె - సిగరి - వెలిమిడి - (రూ) వెల్మిడి - వ్రేల్మిడి - బూతి - బూది - వై॥ విబూది - వై॥ బసుమము - వై॥ నిగ్గురు - (రూ) నీఱు - వదడు - బగ్గి - బుగ్గి - బుసి.

తత్స - భసితము. (అ) భూతి. (ఇ) రక్షా (ఆ) భస్మము - (న్).

౨౩౪. గోమయభస్మము

(ఆం): బూడిద - వై॥ (రూ) బూడ్ద - బూది - విబూది - వై॥.

౨౩౫. శైవులు నొసటనుంచే కొనెడు గోమయపిండి భస్మము

(ఆం): తిరునీఱు.

౨౩౬. నిగురు (కట్టె నిప్పుమీఁది భస్మము)

(ఆం): నిగుఱు - నివుఱు - బుసి - రొయ్య - రొయి.

౨౩౭. కరుకు (మందాకు కాల్చి రాలిచిన బూఁడిద)

(ఆం): కరుకు - కఱుకు - వెలిమిడి - (రూ) వెల్మిడి.

౨౩౮. నుసి (కాలిన సన్ననిపొడి)

(ఆం): (నుసి -).

౨౩౯. ఔపాసనాగ్నిమసి

(ఆం): మేదావి.

౨౪౦. కుట్టు (పొయిలో క్రిక్కిరిసియుండు బూడిదలో నగునది)

(ఆం): కుట్టు.

౨౪౧. పిడకనిప్పు

(సం): ఛాగణః - ఇంగలః - కర్షూః - కరీషాగ్నిః - పు॥ కర్మం - న॥.

(ఆం): తత్స - ఇంగలము. (అ) కరీషాగ్ని. (ఇ) కర్షువు. (ఉ).

౨౪౨. గడ్డినిప్పు

(సం): వత్సలః - సమః - తృణః - తార్ణః - తరత్సమః - ఊమః.

(ఆం): తత్స - వత్సలము. (అ).

౨౪౩. ఊక (పొట్టు) నిప్పు

(సం): కుకులః - కూసూలః - కులాలః - ముర్మురః - తుషానలః - పు॥.

(ఆం): కుమ్ము. (ఇదియే జ్వాలలేని నిప్పునకును నీఱు పోసిన నిప్పునకును పేరు).
తత్స - తుషానలము. (అ).

౨౪౪. లావు కొయ్యలఁ గాల్చిన నిప్పు

(సం): స్కంధాగ్నిః - తృణధృక్ - హ్॥ కాష్ఠధృక్ - హ్॥ స్థూలకాష్ఠాగ్నిః-పు॥.

౨౪౫. కచ్చిక

(సం): దగ్ధపిటకః. (ఆం): కచ్చిక - దే॥ కచిక.

౨౪౬. యముఁడు

(సం): ధర్మరాజః - పితృపతిః - సమవర్తీ - న్॥ పరేతరాట్ - జ్॥ కృతాంతః - యమునాభ్రాతా - ఋ॥ శమనః - యమరాట్ - జ్॥ యమః - కాలః - దండధరః - దండపాణిః - దండయామిః - శ్రాద్ధదేవః - వైవస్వతః - అంతకః - జీవితేశః - ప్రాణనాథః - ప్రేతేశః - మహిషధ్వజః - వరంధ

కః - మూకలః - దధ్నః - ధూమోర్ణాపతిః - మహిషవాహనః - కీనాశః - సావిత్రేయః - దక్షిణాధిపః - పురాణాన్తః - కాలకుష్ఠః - విశీర్ణపాత్-ద్॥.

(ఆం): జెమునసైదోడు-జెమునసయిదోఁడు-జమునతోఁడు-జెమునతోఁబుట్టు- పితరదొర-పెతరులసామి-ప్రొద్దుకూన-ప్రొద్దుకొమరుఁడు - గుదియతాలుపు - గుదెతాల్పు-పోతుతత్తడిరౌతు - పోతుజెక్కినెక్కి యాడెదు బలురౌతు - దక్కిన దెసఱేఁడు - దక్కినంపుసామి - దక్కినపు దొర - దక్కినమేలుమేటి - మిత్తి - వై॥ పెతరులఱేఁడు - పెతరులదణి - గుదియతుపాని - దుంతతత్తడిరా - దుంతనెక్కువాఁడు - పోతుగుఱ్ఱముగలాఁడు.

తత్స - యముఁడు. (అ) పితృపతి. (ఇ) యమునాభ్రాత - (ఋ) పరేతరాట్టు - (జ్) సమవర్తి - (న్).

౨౪౭. యముని భార్య

(నం): ధూమోర్ణా - సింజా - సుశీలా - హేమమాలా - మేధా - సీ॥ శ్యామా - సీ॥ శ్రద్ధా॥

(ఆం): తత్స - శ్యామ (అ).

౨౪౮. ద్వారపాలకుఁడు

(నం): వైధ్యతః - పు॥.

౨౪౯. దూత

(నం): బేతాళః - పు॥.

౨౫౦. పట్టణము

(సం): సంయమనీ - చిత్రితాకరి - సీ॥ (ఆం): త్స - సంయమని (ఈ).

౨౫౧. మేడ

(నం): మణిశేఖరం - న॥. (ఆం): త్స - మణిశేఖరము. (అ).

౨౫౨. పంచాయతి

(నం): పంజికా - అగ్రసంధానీ. (ఆం): త్స - పంజిక. (అ).

౨౫౩. కొలువుసావిడి

(నం): కాలాచీ - సీ॥. (ఆం): త్స - కాలాచి. (ఈ).

౨౫౪. లేఖకుఁడు

(నం): చిత్రగుప్తః - పు. (ఆం): త్స-చిత్రగుప్తుఁడు-(అ).

౨౫౫. పాశము

(నం): సూక్ష్మదః-పు॥. (అం): కేటత్రాడు. తత్స - సూక్ష్మదము. (అ).

౨౫౬. శంఖము

(నం): ఇలింగః - పు॥. (ఆం): తత్స - ఇలింగము. (అ).

౨౪౭. సహాయుఁడు

(సం): కాలపురుషః - పు॥.

౨౪౮. దయ్యములు

(సం): కాపిశేయః - పిండకః - పిశాచః - గ్రహః - భూతః - వేతాళః-బేతాళః-సురమాతంగః - నాకచండాలః - పు॥ అన్యృజుః - దర్వః.

(అం): బూచి - వై॥ బూచము - వై॥ బూఁజము - బూతములు - వై॥ కొఱవిదాలుపులు - కొఱవిరాలుపులు - సోఁకులు - సోఁకుడులు - ఎత్తులు - దయ్యములు - నెగడులు - పిసాసములు- వై॥ పిసాసి - గాములు-గాలి-సత్తి - డగర - డగ్గర - మరులు - బేతాళము - వై॥ కాలియ - వై॥ పీనుఁగుఁదిండి - బూచివాఁడు - తత్స - గ్రహము - (అ).

౨౪౯. బ్రహ్మరాక్షసుఁడు (భూతములోభేదము)

(సం): బ్రహ్మరక్షః - స్. న॥ బ్రహ్మరాక్షసః - పు॥.

(అం): బొమ్మరక్కసి - వై॥ బమ్మరక్కసి - వై॥ బొమ్మరాకాసి- పాఱుటమర-నీటిదయ్యము - నెగడు.

తత్స - బ్రహ్మరాక్షసుఁడు. (అ) బ్రహ్మరక్ష (స్).

౨౫౦. బ్రహ్మరాక్షససమూహము

(సం): కామకూటః - పు॥-

౨౫౧. కొఱవి దయ్యము.(దయ్యములలోని భేదము)

(అం): కొరవిదయ్యము.

౨౫౨. నీటిబూతము

(సం): జలగ్రహః - పు॥. (అం): వరిగుండము- అగడు-నెగడు-నీటిదయ్యము.

౨౫౩. పిశాచస్త్రీ. (ఆడదయ్యము)

(సం): కూః - స్త్రీ॥.

౨౫౪. నిర్ఋతి

(సం): రాక్షసః - కోణపః - (పా) కౌణపః - క్రవ్యాత్ - ద్॥ క్రవ్యాదః - అస్రపః - (పా) అశ్రపః - ఆశరః - (పా) అసురః - రాత్రించరః - రాత్రిచరః - కర్బురః - (పా) కర్మరః - నికషాత్మజః - యాతుధానః - జాతుధానః - పు॥ యాతు-న్. న॥ పుణ్యజనః - నైరృతః - రక్షః - స్. న॥. (ఇవి రాక్షసవాచకములు నగును.) జలరోహితః - పు॥.

(అం): మూలఱేఁడు - కోనఱేఁడు - సోఁకుమూఁకలఱేఁడు - సోఁకుమూఁకదడి - రేద్రిమ్మరిరా - రేద్రిమ్మరీఁడు - పొలదిండి - పొలసుదిండిపోతు - పొలఁ మేవరి - పొలసుదిండి - పలాశి - రక్కసుఁడు-వై॥ రక్కసి - వై॥ బలురక్కసి - నల్లద్రావువాఁడు - నాలవమూలనేలుపాదుస - మూలయే

తేనెర్పరి - నెత్తురుగ్రోలాయండు - రాతిరిందిరుగుమేంటి - ఱేందిరుగుదిట్ట.
తత్స - రాక్షసుండు - (అ) క్రవ్యాత్తు - (ద్) యాతువు. (న్) రక్షస్సు. (స్).

౨౬౨. నిరృతిభార్య

(సం): మణిప్రభా - స్త్రీ॥. (ఆం): త్స - మణిప్రభ (ఆ).

౨౬౬. పట్టణము

(సం): అంధతీ - స్త్రీ॥ పుణ్యవతీ. (ఆం): తత్స - అంధతి. (ఈ).

౨౬౭. సౌధము

(సం): మణిమండపం - న॥. (ఆం): తత్స - మణిమండపము. (అ).

౨౬౮. శంఖము

(సం): విభీతకః - పు॥.

౨౬౯. వరుణుండు

(సం): ప్రచేతాః - స్॥ వరుణః - పాశీ - న్॥ పాశపాణిః - యాదసాంపతిః - అప్పతిః - మేఘనాథః - దైత్యదేవః - పరంజనః - పరంజయః - నందపాలః - అంబుకాంతారః - వః - పు॥ శీతలః - వామః - సంవృతః - అంబువాసః - అంబుకాన్తారః - మకరవాహనః - ప్రత్యగాశాపతిః - జలభూషణః - ఉద్దామః.

(ఆం): వాననకుండు - వాననెచ్చెలి - పడమటియెకిమీండు - పడమటిదెసపాదున - పడమటివంకఱేండు - పడమటిదొర - వల్లెత్రాడుగలాండు - వల్లెత్రాటిదిట్టరి - వల్లెత్రాడుదాల్పు - మొసలిరవుతు - మొసలిహుమారా - నీటియొడయండు - నీటిఱేండు - నీళ్లరాయండు - ఏటిబోటిమగలయెకిమీండు - కడలిదొర - మేటినీరుచూలిమెయితాలుపులసామి - జడిసామి - వాననేస్తకాండు - మొయిలుఱేండు - మేనుతాలుపులసామి.
తత్స - వరుణుండు. (అ) అప్పతి. (ఇ) పాశి - (న్) ప్రచేతసుండు (రూ) ప్రచేతుండు. (స్).

౨౭౦. వరుణుని భార్య

(సం): గౌరీ - స్త్రీ॥ వరుణానీ.

౨౭౧. వరుణునిపురము

(సం): సుఖా - స్త్రీ॥ వసుధానగరం - న॥.
(వసుధానగరము పశ్చిమ సముద్రాంతరస్థమైనది).
(ఆం): తత్స - సుఖ. (అ).

౨౭౨. మేడ

(సం): భీరుభావుకం - న॥. (ఇది పశ్చిమ సముద్రాంతరస్థమైనది).
(ఆం): తత్స - భీరుభావుకము. (అ)

౨౬౩. క్రీడాపర్వతము

(సం): పుష్పగిరిః - పు॥ (ఇది పశ్చిమ సముద్రాంతరస్థమైనది.)

౨౬౪. తోట

(సం): అరవిందం - న॥ (ఇది పశ్చిమ సముద్రాంతరస్థము.)
(అం): త్స - అరవిందము. (అ)

౨౬౫. అందలియేలు

(సం): బుసీ - సీ॥.

౨౬౬. వాహనము

(సం): వండిభః - పు॥. (అం): తత్స - వండిభము. (అ)

౨౬౭. గొడుగు

(సం): మాధవం - వారుణచ్ఛత్రమ్ - న॥.

౨౬౮. పాళము

(సం): పులకాంగః-పన్నగాంకః- పు॥ పన్నగాంకః-మనోజవః - నాగపాళః.
(అం): వల్లె.

౨౬౯. శంఖము

(సం): పుండరీకః - వరుణశంఖః - శంకము.

౨౭౦. వాయువు. గాలి

(సం): శ్వసనః - స్పర్శనః - వాయుః - వాతః - వాతిః - వీకః - మాతరిశ్వా - న్॥ సదాగతిః - తతగః - అంకతిః - చలః - స్యందనః - పృషదశ్వః - గంధవహః - గంధవాహః - అనిలః - ఆశుగః - జవనః - సమీరః - సమీరణః - వహన్తః - మరుత్ - త్॥ మారుతః - జగత్ప్రాణః - నభస్వాన్ - త్॥ పవనః - పవమానః - కంపాకః - ప్రకంపనః - ప్రభంజనః - నభగప్రాణః - ఖశ్వాసః - ఖచరః - జగ్మిః - జగద్బలః - భోగికాన్తః - కంపలక్ష్మా - న్॥ క్షిపణుః - క్షేపణ్యుః - ధూళిధ్వజః - సరయుః - సర్కః - సృకః - సృదాకుః - సరిమా - న్॥ సూకః - అతిబలః - ధారావనిః - జాగృవిః - సరటః - సరటిః - విశ్వాయుః - సరణ్యుః - సారః - ప్రాణదః - ప్రాణంతః - నిఘృష్వః - మీవా - న్॥ - వరంధకః - మర్కః - చరయుః - తిర్యక్ - చ్॥ శుచిః - ఫణిప్రియః - సః - పః పు॥ శుషిలః - యుజినః - ధ్వజప్రహరణః - జగత్ - దైత్యదేవః - ప్రాణః - వహః - సరః - స్పర్శః - అగ్నిసఖః - శుష్మిః - వేగీ- న్॥ నభోజాతః - లఘుట్ - ట్ - లఘిటః.

(అం): గాడుపు - గాడ్పు - కరువలి - కర్వలి - వీవలి - వినుకందు - వినుచూలి - మినుచూలు - మింటిచూలి - ఎదచూలి - గాలి - వలపుమోవరి - వలిమోపరి - తావిమోపరి - చిలువమేఁత - మబ్బుపగ - జింకగుఱ్ఱము

వలంతి - జింకపహుమాదణి - జింకరపుతు - మేనిదాల్పులచెలి - నీటితాత - గందపుమలగుటికాఁడు - గందపుగొండచెంకి - పేదలపెనుబాదరా - బీదల పెనుబాద - సురటితానము - సోఁకు - సోఁకుబూచి - త్రాఁచేలమేఁత - తెమ్మెర - పయ్యెర - వలి - ఈఁద - ఈదు - మరుతేరు - మరునితేరు - సుడిగొట్టు - మేనుతాల్పుల కుసురైన మేటి - నింగిచూలి - మబ్బులపగ దాయ - సురఁటివీవనలపుట్టు - సురఁటివీవఁబుట్టు - దువ్వఁగావించే జాణ - లేడిబాబానెక్కియాడు రౌతు - వడిగలజింకతత్తడి నెక్కురౌతు - మేటి పాములమేఁత - చిలువలమేఁత - ఒడలితాల్పులపిండుకుసురగుబలియుఁడు - సోఁకుదయ్యము - ఒంటిమ్రాకులపెనుముప్పు - మబ్బువిప్పు - మబ్బులపగ వాఁడు - చేలినట్టు - బక్కవారలపెనుబాద - సురఁటివీవలఁబుట్టు - గందపుగొండతాణెదారు - నెత్తమ్మిక్రొాలనికాపు.

(ఇందలి తెమ్మరపయ్యరశబ్దములు మందమారుతనామములని ఆ. భా.)

తత్స - అనిలుఁడు (అ) సదాగతి. (ఇ) వాయువు. (ఉ) తిర్య (చ్) మాత రిశ్వుఁడు. (న్) [1] నభస్వంతుఁడు - మరుత్తు - (త్).

౨౮౧. వాయుదేవునిభార్య

(సం): అంజనా - శాస్త్రికా - స్త్రీ॥ వైద్యుతి.

(ఆం): తత్స - అంజన. (ఆ).

౨౮౨. ఆయనలక్ష్మి

(సం): శాస్త్రి - స్త్రీ॥ గాథా - స్త్రీ॥ (ఆం): శాస్త్రి - (ఈ) గాథ - (ఆ).

౨౮౩. వాయులోకము

(సం): కుందహితః - కుముదాధారః - పు॥ ప్రసారి - స్త్రీ॥ లోహితప్రియః - విసారి - స్త్రీ॥

(ఆం): తత్స - కుందహితము (అ) ప్రసారి (ఈ).

౨౮౪. పట్టణము

(సం): గంధవతీ - శార్వీ - స్త్రీ॥ లఘ్యా. (ఆం): తత్స-గంధవతి. (ఈ).

౨౮౫. గుఱ్ఱము

(సం): పృషద్వలః - పు॥. (ఆం): తత్స - పృషద్వలము. (అ)

౨౮౬. విల్లు

(సం): మణిజ్యోతిః-స్. న॥. (ఆం): త్స - మణిజ్యోతి. (స్).

౨౮౭. కత్తి

(సం): మిహికః - పు॥. (ఆం): త్స - మిహికము (అ).

---

1 ఇది శ. ర. ములో అకారాన్తమని యున్నది.

౨౮౮. సప్తవాయుస్కంధములు

(సం): ఆవహః - ప్రవహః - సంవహః - [1]ఉద్వహః - వివహః - పరావహః - పరివహః - పు॥ (ఇవి పర్యాయపదములుకావు.)

(ఆం): తత్స - ఆవహము. మొ. అ.

౨౮౯. సుడిగాలి

(సం): వాతాలీ - వాతులిః - వాత్యా- స్త్రీ॥ వాతులః- వాతూలః - వాతగుల్మః- పు॥ వాతమండలీ - మండలీ - ఆసంగినీ- తరుతూలికా-తరుదూలికా - స్త్రీ॥ కునాభిః - ధ్రాజిః.

(ఆం): సుడిగాలి - సురగాలి - (సుర అనఁగా దేశ్యము. గాలిసుడి., దానితోఁ గూడినగాలి సురగాలి). తత్స-వాతూలము. (అ)వాత్య. (ఆ)వాతులి. (ఇ).

౨౯౦. మీఁదిగాలి

(సం): కించిలికః - కించులుకః - పు॥. (ఆం): తత్స - కించులకము-(అ).

౨౯౧. చేలిగాలి

(సం): శీతానిలః - పు॥. (ఆం) : ఈద - ఈదర - చేలిగాలి.

౨౯౨. చల్లనిగాలి

(సం): వాసంతః - మలయానిలః - పు॥ అమలపాలితః - పు॥.

(ఆం): అల్లితెమ్మెర.

౨౯౩. వర్షాంతమందలిగాలి

(సం): పవనః - పు॥.

౨౯౪. వడగాలి (లేక) వేసవిగాడ్పు (వేసఁగికాలమునందలివెప్పుగాలి)

(సం): చరవాయుః - పు॥ (చారవాయుః అని కొన్నిఁటనున్నది. చారవాయు వన పడమటిగాలియని శ. ర.) గరవాయుః.

(ఆం): వడగాలి - వడగాడ్పు.

౨౯౫. శరత్కాలపుగాలి

(సం): శరః - సారణః - పు॥

౨౯౬. హేమంతర్తువునందు గాలి

(సం): జారవాయుః-పు॥.

౨౯౭. శిశిరర్తువునందుగాలి

(సం): పుటానిలః - పు॥.

౨౯౮. మందమారుతము

(సం): స్వేదచూషకః - పు॥ సౌరతః.

(ఆం): చిరుగాలి - తెమ్మెర - పయ్యెర - నాలిగాలి - సన్నగాలి.

---

1. సువహః అని సిద్ధాంతశిరోమణిలో

౨౯౯. మలయమారుతము

(అం): వాడగాలి - కమ్మగాడ్పు - పయర.

౩౦౦. మృదుమారుతము

(సం): చించిలికః - పు॥.

౩౦౧. దక్షిణపుగాలి

(అం): పయర - పయ్యర - పయ్యెర - పయిర - పైర.

౩౦౨. ఉత్తరపుగాలి

(సం): హిమానిలః - పు॥

౩౦౩. సుఖస్పర్శగల గాలి

(సం): యానికః - నేరీ - న్, పు॥

౩౦౪. వానగాలి

(సం): ఝంఝా - ఝుంఝా - స్త్రీ॥ ఝంఝానిలః - ఝుంఝానిలః - సంక్షా వాతః - పు॥.

(అం): కసరు - కసురు - గాలివాన - (వానగాలి) - తుపాను - ఈదురు - గ్రా॥ తత్స - ఝంఝానిలము. (అ) ఝంఝ. (ఆ).

౩౦౫. పెద్దగాలి

(సం): ప్రకంపనః - ఇరింగణః - మహావాతః - వాతపాతః.

(అం): ఓరుగాలి. తస - ప్రకంపనము. (అ).

౩౦౬. పిల్లగాలి

(సం): హారితః - లిట్ - హ్, పు॥.

౩౦౭. ఎదురుగాలి

(సం): గోగంధనః - పు॥. (అం): తస - గోగంధనము. (అ).

౩౦౮. దేహమునందలివాయువు

(సం): హంసః - పు॥ శరీరవాయుః - పు॥.

౩౦౯. ప్రాణవాయువు

(సం): జిగత్నుః - గిత్వః - మందసానః - పు॥.

(అం): తస - గిత్వము. (అ) జిగత్ను (ఉ).

౩౧౦. ప్రాణవాయువులు

(సం): ప్రాణః - అపానః - సమానః - ఉదానః - వ్యానః - పు॥.
(ఇవి పర్యాయ పదములు కావు.)

(అం): ఉసురు. (ఇది సామాన్యముగా ప్రాణము పేరు).
తస - ప్రాణము - మె. అ.

౪౧౧. ఉపవాయువులు

(సం): నాగః - కూర్మః - కృకరః - దేవదత్తః - ధనంజయః - పు॥.
(ఇవియుఁ బర్యాయపదములు కావు.)

(అం): తత్స - నాగము. మొ. అ.

౪౧౨. ఊపిరి (లోనికిపిల్చుగాలి)

(సం): శ్వాసః - ఉచ్ఛ్వాసః - పు॥ ఆశ్వాసః - పు॥ శ్వసితమ్ - న॥.

(అం): ఊపిరి - ఊదుపు - ఊద్పు - ఊరుపు - ఊర్పు - గ్రుక్క - గ్రుక్కిలి - ఆవి - సరము. తత్స - శ్వాసము. (అ).

౪౧౩. పులియూఁపిరి

(సం): అవిచ్ఛిన్నః - శార్దూలముఖమారుతః - పు॥.

౪౧౪. నిశ్వాసము (వెలికివదలుగాలి)

(సం): నిశ్వాసః - పానః - ప్రతనః - పు॥.

౪౧౫. వేఁడియూర్పు

(సం): ఆశుశుక్షణిః - ఉష్ణనిశ్వాసః - పు॥.

౪౧౬. నిట్టూర్పు (దీర్ఘశ్వాసము)

(సం): దశనోచ్ఛిష్టః - పు॥ ఉచ్ఛ్వాసః - ఆహారః - పు॥ ఆనః.

(అం): నిట్టూర్పు - ద్వ॥ (రూ) నిట్టూరుపు - బుస - ఎగరోఁజు - ఎగరొప్పు.

౪౧౭. కుట్టూపిరి

(అం): దిగ - (అప).

౪౧౮. చిన్నయూపిరి

(సం): ప్రతీ - న్, పు॥.

౪౧౯. ముక్కుగాలి

(సం): స్వరః - పు॥ (అం): సరము - వై॥. త్స-స్వరము. (అ).

౪౨౦. తదాధిక్యము. రొప్పు

(అం): రొప్పు - రోఁజు.

౪౨౧. సరిగాలి

(సం): చూషకః - పు॥. (అం): సరిగాలి. త్స - చూషకము. (అ).

౪౨౨. కడుపుననుండుగాలి

(సం): పుప్పులః - పు॥.

౪౨౩. పిత్తుగాలి

(సం): అపానః - గృధూః - శ్రర్ధః - పు॥ - శర్ధనం - పర్దనం - న॥ ఊవధ్యం - పాయుః.

(అం): త్స - అపానము. (అ) గృధువు. (ఉ).

౩౨౪. చామరపుగాలి

(సం): కుశేరుః - పు॥ మంథరుః. (ఆం): త్స - కుశేరువు. (ఉ).

౩౨౫. చేటగాలి

(సం): ఫల్లఫలః - శూర్పవాతః - పు॥ నిష్పావః.

(ఆం): త్స - ఫల్లఫలము. (అ).

౩౨౬. పశ్వాదులమీఁదిగాలి

(ఆం): పసి.

౩౨౭. గాలిసుడి

(ఆం): సుర.

౩౨౮. గాలివడి

(సం): అపరాజయా - స్త్రీ॥ వాయుధాటీ - స్త్రీ॥.

౩౨౯. వేగయుక్తగమనము

(సం): రంహః - స్॥ రంఘః - స్॥ తరః - స్॥ న॥ రయః - స్యదః - జవః - వేగః - రభసః - పు॥ ప్రసభః.

(ఆం): త్స - రయము. (అ) రంహస్సు. (స్).

౩౩౦. వేగమాత్రము

(ఆం): స్యందః-పు॥ (ఆం): త్స - స్యందము. (అ)

౩౩౧. తొందరగా లేక తొందరయైనది

(సం): శీఘ్రం - త్వరితం - లఘు - క్షిప్రం - అరం - ద్రుతం - సత్వరం-చపలం-తూర్ణం - అవిలంబితం - ఆశు - న॥ త్వరా - స్త్రీ॥ ద్రవః - పు॥ తకం - మాచిరం - న॥ హాళహాళీ - హాళాహాళీ - స్త్రీ॥ అజిరం.

(శీఘ్రశబ్దము మొదలు ఆశుశబ్దము వరకుఁగల శబ్దములు క్రియావిశేషణములైనను గుణవాచకములైనను న॥ ఈశబ్దములలో నేది విశేష్యముతోఁ గూడునో యది త్రి॥

క్రియావిశేషణములగుటయందు ఉ-శీఘ్రం భుంక్తే. (తొరగా తినుచున్నాఁడు.) క్షిప్రంకరోతి. (త్వరగా చేయుచున్నాఁడు). గుణవాచకము లగుటకు ఉ-అశ్వస్య శీఘ్రం. (గుఱ్ఱముయొక్కవడి.) తూలస్యలఘు. (దూదియొక్క చేలకన.)

విశేష్యనిఘ్న లింగములగుటకు ఉ-శీఘ్రః అశ్వః-(వడిగల గుఱ్ఱము) క్షిప్రాజరా. (త్వరగా నల్లుకొనుముదిమి.) చపలం యౌవనం. (జవ్వనము చంచలమైనది.) ఇత్యాదులు. ఇట్లే సతతాద్యజస్రాంత శబ్దములలోను. అతివేలాది దృఢాన్తశబ్దములలోను లింగాదుల నూహించునది. లింగమునుట్టంకించిన శబ్దములు ఆ లింగమునందే వర్తించును.

(అం) : జడితి – వై॥ గొబ్బునన్ – వెస – వేగ – వై॥ వేగిరము – వేళము–(పా)వయిళము–(రూ) వైళము–వైడము (క్రి. విణ.) వేసరగన్–సరగు – గ్రక్కునన్ – గ్రద్దనన్ – వడి – వడిగను – నెప్పరము – నెప్పళము – చెప్పరను – వెసను – క్రన్ననను–గొబ్బునను– గుబ్బున – గుప్పున–దబ్బున – గొరగొర – చేఱచేఱ – చెఱచెఱ – దడదడ – బిసబిస – జేటజేటి – దిగ్గునను – ఉద్దవడి – ఉరవడి – హుటాహుటి – చేఱుకు– తివుట–తివురు – తీవరము – తుఱ్ఱు – తుఱుతు – తురితము – వై॥ తొర – వై॥ బిట్టు – (అవ్య) సుళ్వు – బోలెము – తులుచేన – పఱవు – పొసపొస – క్రి. వి. ణ. (అ. ప్ర) నింకెర – దే. అవ్య. క్రి. విణ.

౬౬౫. శీఘ్రముగా

(అం) : బిరిలున – చివ్వున – జివ్వున – దురదుర – చెచ్చెర – తెప్పున – దబ్బున – గ్రక్కున – గ్రమ్మన – గుప్పున – గొబ్బున – గ్రద్దన– గ్రక్కున– బిఱాన–బిటీన – బిటీలున – బోరన – దారున – చట్టున – దడదడ – పొసపొస – (అప్ర॥ వడిగా – దిగ్గన – దిగ్గున – జేడ్డన.)
(ఇవి క్రియావిశేషణ అవ్యయములు).

౬౬౬. అతిశీఘ్రముగా

(అం) : బిరబిర – బిఱబిఱ – సరసర – చెరచెర – చరచర – తటుకున – తడుకున–తటుక్కున – తటాన – తటాలున – తురీన – తడుమన – తెప్పదెరలగ – సరగ – చేటాలున.

౬౬౭. అతిశీఘ్రము

(అం) : నెవ్వడి.

౬౬౮. ఎడతెగక – ఎడతెగనిదియు

(సం) : సతతం – సంతతం – అనారతం – అనవరతం – అశ్రాంతం – అవిరతం – అనిశం – నిత్యం – అజస్రం – (ఇవియు క్రియావిశేషణములగుచో న॥ విశేష్యముతోఁ గూడుచో త్రి॥) ప్రసక్తం – ఆత్యంతికం– అసక్తం.

(అం) : సతము – ॥ నిచ్చలు – నిచ్చ – అప్పసము – ఎపుడున్ – ఎపుడును – ఎప్పుడున్ – ఎప్డున్ – ఎప్పటికిన్ – ఎల్లప్పుడున్ – ఎల్లపుడు – ఎడపక – ఉడుగక – ఎన్నడు – ఏనాఁడు – అనయమును– వాలాయము – వాలెము–జడి – ఏప్రొద్దును (హోరాహోరి – క్రి. విణ.॥ – త్స – సతతము.

౬౬౯. అతిశయమైనది అతిశయముగాను

(సం) : అతిశయః – పు॥ అతివేలః – అతిభూమిః – అతిమాత్రం – భరః – పు॥ భృశం – అత్యంతం – అత్యర్థం – ఉద్గాఢం – నిర్భరం – తీవ్రం– ఏకాంతం– నితాంతం – గాఢం – బాఢం – దృఢం – సమభిహారః – పు॥ – సుష్ఠు –

ఉత్కర్షః - పు॥ విశేషః - పు॥ ప్రకర్షః - పు॥ ఉద్రేకః - పు॥ కోటిః - స్త్రీ॥ ధారా - స్త్రీ॥ సాధీయః - స్. న॥ ప్రాగ్భావః - పు॥ (వీటిలో అతిశయ భరప్రాగ్భావశబ్దములు నిత్యపుం॥ అతివేలశబ్దము మొదలు దృఢశబ్దము వరకుఁగల తక్కిన శబ్దములు క్రియావిశేషణములగుచో న॥ విశేష్యముతోఁ గూడనేని త్రి॥. అతిమర్యాదం - అతిమానకం-అధికం.

(ఆం): మిక్కిలి - మిక్కటము-మిక్కుటము - మిమ్మటము - మిటారము - అగ్గలము - వెగ్గలము - అగ్గలిక - గడ్డు - గట్టి - బిట్టు - బెట్టు - బీఱు - (అవ్య) దిటము - గాటము-ఉబ్బరము - నిబ్బరము - ఎక్కుడు - ఎక్కువ- (ఎకసము) - ఎసకము - మిగుల - మిగులన్ - చాలన్-ఎంతేని - ఎంతేనియును - మిగులను - తద్ద - తద్దయు - పెద్దయును - పెద్దయున్ - ఉద్ద - ఉద్దవిడి - ఉద్దవడి - ఉరవడి - పరువడి - పనివడి - పదపడి - బలువిడి - ఉద్ద - తలకొని - నెట్టన - నెఱి - లలికరము - ఎలరు - వారక - పడ్తెఱ - పెల్లుదనము - పెల్లిదము - పెంపు - పెల్లు-పెలుచన - పెల్చన - పెలుచ - పెల్చ - పెచ్చే - ఎచ్చు - హెచ్చే - వావిరి - అఱిముఱి - పోరఁబోరి - కడున్ - పరిఢవము - ఆగుబ్బు-మెఱవడి - ఉక్కు- ఉగ్గడువు - అదనము - కడిమి - కడ్మి - బిట్టు - బెట్టు - బీరు - తనరుపు- సందడి - పేరిమి - పేర్మి - పంచారము - ననువు - ఇట్టలము - (దిట్టము- చేవ - ఉదుటు-ఉఱిది - బిగువు-) ఈ కుండలీకరణములోనివి ధృతి పేర్లనిగలదు.) కోలు - క్రి. విణ.

తత్స - అతిశయము. (అ) ధార. (ఆ) అతిభూమి. (ఇ) సాధీయము. (స్).

౪౪౦. కడుమిక్కిలి

(ఆం): మీఁదుమిక్కిలి.

౪౪౧. అత్యంతము

(ఆం): తరమిడి -

౩౪౨. కుబేరుఁడు

(సం): కుబేరః - త్ర్యంబకసఖః - యక్షరాట్ - జ్॥ యక్షః - గుహ్యకేశ్వరః - కిన్నరేశ్వరః - పుణ్యజనేశ్వరః - మనుష్యధర్మా - న్॥ ధనదః - శ్రీదః- రాజరాజః - ధనాధిపః - నిధినాథః - ధనకేలిః - వైశ్రవణః- పౌలస్త్యః- ఐలబిలః - యాజ్ఞదత్తిః - నరవాహనః - ఏకపింగః - శ్వైతోదరః - సితోదరః - ఇచ్ఛావసుః - అలకాలయః - అలకానిలయః - ఉత్తరాశాపతిః - పిశాచకీ - న్॥ రత్నగర్భః - చక్రోథః - జాతివైద్యః - కుహః - వసుః - రయిష్ఠః - శ్రీకంఠసఖః - ధనీ - న్॥ కైలాసనాథః - త్రిశిరాః - స్॥ ధనాధ్యక్షః - వటాశ్రయః -నిధిపాలః - విత్తేశః - పరావిద్ధః - కింశాలీ - రుద్రసఖః - కుడః.

ముక్కంటిసంగాతి - ముక్కంటి యనుఁగుచెలి-గిబ్బరౌతుసకుఁడు - వడచక్కెఁణిక - వడచక్కి యెకిమీఁడు - వలికొండయొడయఁడు - చాగకాఁడు - (పా) తేగకాఁడు - జెక్కినీఁడు - జెక్కులదణి - జక్కులదొర - జెక్కులపాదుసా - పైఁడిఱేఁడు - విడిముడిదొర - రొక్కములఱేఁడు - బల్ రొక్కమెకిమీఁడు - నెలగదొర - తత్తడినెక్కువాఁడు - (పా)మానిసినెక్కువాఁడు - తత్తడినెక్కుదండ-కాయకన్మెట్టి - వానీఁడు- రాజరాజె-జడరాచెలి - పచ్చకంటివేలుపు - పెక్కులిబ్బులమేటి-లిబ్బిదొర - కోడికెక్కము సామిగారాబుచెలి - కోడితత్తడి సామిగారాబుచెలి.

తత్స - కుబేరుఁడు. (అ) ఉత్తరాశాపతి. (ఇ) ఇచ్ఛావసు (ఉ) యక్షరాట్టు-(జ్) పిశాచకి-మనుష్యధర్ముఁడు. (న్).

౩౪౩. కుబేరునిభార్య

చిత్రరేఖా - స్త్రీ॥. (ఆం): జెక్కిణి - వై॥.

౩౪౪. నలకూబరుఁడు (కుబేరుని కొడుకు)

నలకూబరః - మాయురాజః - వర్ణకవిః - పు॥

త్స - నలకూబరుఁడు. (అ) వర్ణకవి. (ఇ).

౩౪౫. కుబేరుని వాహనమగు నరుడు

పురోచనః - పు॥ ఇంద్రపుత్రః.

౩౪౬. కుబేరుని ఖడ్గము

కంఠి - స్త్రీ॥.

౩౪౭. కుబేరుని విల్లు

ముచికున్దః - పు॥ దలితః.

౩౪౮. కైలాసము. ఉనికిపట్టు

కైలాసః - రజతాచలః - వజ్రాలయః - పు॥ వైద్యోతా - స్త్రీ॥ అపరావృత్తనిలయా - కర్పూరవేదికా - స్త్రీ॥ గణపర్వతః - పు॥ రజతప్రస్థః - మహితః - స్ఫటికాచలః - రజతాద్రిః - హరాద్రిః - కుబేరాచలః-పు॥.

మడికాసుమల - వెండికొండ - వెల్లదిబ్బ - వెలతిప్ప - ముక్కంటికొండ.

త్స - కైలాసము. (అ) వైద్యోత. (ఆ)

౩౪౯. అలకా పట్టణము

సర్వతోభద్రః - పు॥ అలకా - వసుధారా - స్త్రీ॥ ప్రభా - వస్వౌకసారా - విశోధినీ - స్త్రీ॥.

త్స - అలక. (ఆ)

౩౫౦. మేడ

విశదః - పు॥ - కుబేరసౌధం- న॥.

౭౩౧. విమానము. పుష్పకము

(సం): పుష్పకం – రత్నవర్షుకం – న॥. (రత్నవర్షుక మన పుష్పకరథమును.)

(ఆం): త్స – పుష్పకము. (అ)

౭౩౨. కుబేరుని తోఁట

(సం): చైత్రరథం – వైభ్రాజం – న॥ (ఆం): త్స – చైత్రరథము. (అ)

౭౩౩. కిన్నరులు

(సం): కిన్నరః – కింపురుషః – తురంగవదనః – మయుః – పు॥.

(సం); భగాంకురః - పు॥ మన్మథడోలికా - లింగనాడీ - స్త్రీ॥ పూర్ణచంద్రా.

917. భగముయొక్క లోపలిభాగము

(సం): కోశః - పు॥ గుడః - మణిః - పు॥.

918. శిశ్నము

(సం): శిశ్నః - మేఢ్రః - (ప) మేఢ్రం - మేహనం - శేఫః - స్॥ శేఫం - అ, న॥ సాధనం - లాగలం - పుంశ్చిహ్నం - పుల్లింగః - స్మరస్తంభః-స్మరధ్వజః- కందర్పముసలః - మదనాంకుశః - ధ్వజః - ఆనందదత్తః - పు॥ మారద్వీపకరః - కోశః - శంకుః - కకుదం - న॥.

(అం): మగగుఱి - బడ్డు - మొడ్డ - వై॥ లొట్ట - లొట్టకాయ - కామ- కోల- చుల్లి - చుల్ల - బుల్ల - బెల్లము - పిల్లలగలిగించువేరు.

919. **తొప్పె (శిశ్నము ముందటితోలును వెనుకకునెట్టఁగానుండెడిది.)**
(సం): మణిః - పు॥ ఘ్రాణః - పు॥. (ఆం): (తొప్పె).

920. **ఆతొప్పె క్రిందనుండునాడి**
(సం): సీవనీ - సీ॥.

921. **వృషణములు**
(సం): ముష్కః - అండకోశః - (వ) అండః - కోశః - వృషణః - ఫలకోశకః - పు॥ వేలం - న॥ అండసీమా - న్, పు॥.
(ఆం): బీరిజములు - బ, వై॥ వట్ట.

922. **వృషణములయొక్క మొదలు**
(సం): పీఠీవం - అండమూలకం - న॥.

923. **ముడ్డిపూస (వెన్నెముకకు దిగువనున్న ప్రదేశము.)**
(సం): త్రికం - న॥.
(ఆం): తికము - వై॥ టికము - వై॥ ముచ్చ - ముచ్చు - ముడుసు - ముడ్డిపూస.

924. **కడుపు**
(సం): పిచండః - (పా) పిచిండః - కుక్షిః - పు॥ జఠరం - పు॥ ఉదరం- తుందం- న॥ ఫంటః - పు॥ మలుకః.
(ఆం): బొజ్జ - బొజ్జ - పొట్ట - డొక్క - కడుపు - (రూ) కడ్పు - వై॥ వాలుగడుపు - వాల్గడుపు.

925. **తడకవాటుతెరడొక్క (అంటుకొని పోయివున్న కడుపు.)**
(ఆం): తడకవాటు తెరడొక్క.

926. **లోఁగడువు**
(సం): కోష్ఠం - వ॥.

927. **మడఁతలు (కడుపు మీఁదిమడతలు.) తఱులు**
(సం): వళిః - సీ॥. (ఆం): మడఁత - తఱులు - నెత్తఱులు.

928. **కడుపుమీఁది త్రివళులు. ముత్తరంగలు**
(ఆం): ముత్తరంగలు - బ॥.

929. **పరగడుపు (ఆహారములేని కడుపు)**
(ఆం): పరగడుపు.

930. **చతుష్పాజ్జంతువులకడుపు**
(సం): చాటుః - సీ॥.

931. **వాఁగడుపు (వాఁపుగల కడుపు.)**
(ఆం): వాఁగడుపు.

932. బొజ్జబొజ్జకడుపు (పెద్దకడుపు.)

(ఆం) : బొజ్జ.

933. చేన్నులు

(సం) స్తనః - కుచః - ఉరోజః - వక్షోజః - వక్షోరుహాః - వక్షసిజః.

934. చేంటిమొదలు

(సం) : పయోష్ణి - స్త్రీ॥.

935. చంటిమొనలు

(సం) : చూచుకం - పన్న॥ కుచాగ్రం - స్తనముఖం - న॥ స్తనవృంతః - పు॥ స్తనశిఖా - స్త్రీ॥ వృన్తం- మేచకం - న॥ శిఖా - స్త్రీ॥.

(ఆం) : చనుమొన - చనుగొన - చనుముక్కు - చనుమోము - అంచు- ముక్కు- ముకు - కాను - గుబ్బ.

036. చేనుమఱ (చేనుమొనచేట్టుఁగల నల్లనిచోటు.)

(ఆం) : చనుమఱ.

937. చేన్నులవట్రువ

(సం) : పిప్పలకం - పిప్పలికం - స్తనవృతం - న॥.

938 .స్త్రీయొక్కచేన్ను

(సం) : పయోధరః - ఉరశ్ఛదః - పు॥.

(ఆం) : పాలిండ్లు - బ॥ చోచి - గుబ్బ - చను - చన్ను - చనులు - బ॥ ఎదపుట్టువులు.

939. స్తన భారము

(ఆం) : స్తనాభోగః - స్తనభరః - పు॥.

940. చిన్నిచేనుగవ

(ఆం) : ఇఱిచను.

941. కౌఁగిలి (చేతులనడుము.)

(సం) : క్రోడం - పన్న॥ కోలః - పు॥ భుజాన్తరం - న॥.

(ఆం) : కవుఁగిలి - (రూ) కౌఁగిలి - వై॥.

942. ఱొమ్ము

(సం) : ఉరః - స్॥ వక్షః - స్॥ వత్సం - న॥ హృదయం - న॥ హృత్ - ద్, న॥

(ఆం) : ఎడ్డ - ఎడఁద - ఎడ్డ - ఎద - ఉరప - అక్కు - వై॥ బోర - రొమ్ము - ఱొమ్ము - చనుమఱ.

943. నానుబోఱ (మాంసముగల ఱొమ్ము.)

(ఆం) : నానుబోర.

944. బొక్కఱొమ్ము (మాంసములేని ఱొమ్ము)

(ఆం) : బొక్కరొమ్ము.

945. కుంకుమాంకితమైన వక్షస్సు

(సం): మస్తిష్కః.

946. ఎదురుఱొమ్ము (ఱొమ్మునడిమిభాగము.)

(అం): ఎదురుఱొమ్ము.

947. వీఁపు (శరీరముయొక్క వెనుకటిభాగము.)

(సం): పృష్ఠం – న॥.

(అం): వీఁపు – వెన్ను – (రూ) వెను – వెనుక – పుత్త – వై॥ మేను.

948. పెణక (అందలిభేదము.)

(అం): పెడక – పెణక.

949. మూఁపు

(సం): స్కంధః – పు॥ అంసః – పు॥ భుజశిరః – స్, న॥.

(అం): కొప్పరము – మూఁపు – అఱక – అఱకడ – అఱకడము – కందము – వై॥ పంచ (అఱకడ మన స్కంధ ప్రదేశము.)

950. మూఁపు క్రిందనాలుగంగుళములవఱకు నుండుప్రదేశము

(సం): కలతికా – స్త్రీ॥.

951. మూఁపు చివరిభాగము

(సం): పీఠబన్ధనః – పు॥ అంసాస్త్రః – పు॥.

952. మూఁపు యొక్కసంధి

(సం): జత్రు – న॥.

953. చంకలు

(సం): బాహుమూలం – దోర్మూలం – కక్షః – కణః – పు॥.

(అం): చంక – చంకిలి – చక్కిలి – మడిసంది.

954. పక్క (చంకలకు దిగువనున్నప్రదేశము.)

(సం): పార్శ్వం – న॥.

(అం): కెలను – కెలవు – కెళవు – కెలఁకు – కెడ – కెడను – బరి – బగి– బగులు– బరివాఁగె – ప్రక్క – పక్క – పక్కె – పక్కియ – అంక – అంచల – ఇడుపు – ఇరువు – ఇరుగు – ఇట్టియలు – ఓర – కడ – కోపు – క్రేవ – చాయ – చక్కి – చక్కియ – చెంప – తట్టు – దెస – నిట్ట – పఱగడ – పొరుగు – పొర్గు – పొరువు – మయి –మెయి – మేను – మేమై – లెంప – వలను – వయిపు – వైపు – సంగడి – సూరెలు.

955. పక్షము. రెక్క

(సం): (పక్షం – న॥).

(అం): రెక్క – రెక్క–ఱెక్క – బరి–ప్రక్క – పక్క – వై॥ పక్కె – పక్కియ – వంక – తల – తెగ.

956. నడుము

(సం): మధ్యః - పు॥ మధ్యమం - న॥ అవలగ్నం న॥ వలగ్నః.

(అం): నడుము - (రూ) నడుమ్మ - నెన్నడుము - కవును - (రూ) కౌను - కౌండి- పీఁగు - కేఁగౌను - నడుమంతరము - నడుమంత్రము.

957. సూక్ష్మమైన మధ్యము

(అం): ఇటిగౌను.

958. చేఁయి. బుజము

(సం): భుజః - పు॥ (భుజః - పు॥ భుజా - స్త్రీ॥) బాహుః - పు॥ బాహా - స్త్రీ॥ ప్రవేష్టః - పు॥ దోః - స్, పు॥ (వ) దోః - స్, న॥ (వ) దోషా - స్త్రీ॥.

(అం): ఎలుక - చేప్ప - జబ్బ - బుజము - వై॥ బుజే - రెట్ట.
తస - దో (స్, పు. (వ) స్. న.)

959. పుఱ్ఱ చేయి. ఎడమఁచేయి

(అం): పుఱ్ఱచెయి - క్రేగయి.

960. కండెము (పాముచేమిక్కిలి గట్టిపడినభుజముఖము.)

(అం): కండె - కండము.

961. మోఁచేయి

(సం): కపోణిః పు॥ (వ) స్త్రీ॥ కూర్పరః - (పా) కర్పరః - పు॥ కూరరః - పు॥ కఫణీ - పు॥.

(అం): మోఁచేయి - మోఁచెయ్యి - మోఁచెయి.

962. మోఁచేతిమడుపు (బుజముయొక్క మధ్యము.)

(సం): (కరేకరం - న॥). (అం): మోఁచేతిమడుపు.

963. పొదిగిలి (ప్రక్కకు సందిటి నడిమిభాగము.)

(అం): పొదిగిలి.

964. సందిలి (చంకవఱకు నున్న మోఁచేతిమీఁదిచెయ్యి.)

(సం): ప్రగండః - పు॥. (అం): సంది - సందిలి - దండచేయి - దండచే.

965. ముంజెయ్యి. (మణికట్టువఱకు నున్న మోఁచేతి క్రిందటిచెయ్యి)

(సం): ప్రకోష్ఠః - పరిహారః - కరస్నః - పు॥ కలాచికా - స్త్రీ॥.

(అం): ముంజెయ్యి - ముంజేయి - ముంజెయి - ముంజే - ముంగేలు.

966. మణికట్టు

(సం): మణిబంధః - పు॥ మణిః - పు॥ పాణిమూలమ్ - న॥.

(అం): మని - మనికట్టు - మణికట్టు - మడికట్టు-ముంజెయి - ముంజేయి - ముంజెయ్యి - ముంజే.

967. కరభము (మణికట్టుమొదలు చిటికెన వ్రేలివఱకు చేతియొక్క వెలుపలి భాగము.)

(సం): కరభః - పు॥.

968. పోఁచి (మణికట్టుమీఁదిచోటు.)

(ఆం): పోఁచి - (రూ) పోఁచీ.

969. చెయ్యి (మణికట్టునుండి వ్రేళ్లతోఁగూడిన చెయ్యి)

(సం). పంచశాఖః - శయః - (పా) శమః - పాణిః - హస్తః - కరః - కులిః - భుజాదలః - పు॥ గ్రహణమ్ - న॥ హారణః - కరణః - గుడః - ప్లవః.

(ఆం): కేలు - చెయి - చెయ్యి - చేయి - చే-కయి - కై - చెట్ట - హత్తము-వై॥

970. చేతిక్రింది భాగము

(సం): ప్రపాణిః - పు॥.

971. మీఁజెయి (చేతిపైభాగము.)

(ఆం): మీఁజెయి.

972, పెడచెయ్యి (చేతివెనుకభాగము.)

(ఆం): పెడచెయి - పెడచెయ్యి - పెడచేయి - మీఁజేయి.

978. అఱచెయ్యి

(సం): తలం - న॥ కిరంజిః - పు॥.

(ఆం): అఱచెయ్యి - అఱచేయి - లోచెయ్యి - లోచెయి - అరచెయి - అరచేయి.

974. హస్తాదితలము. అఱ

(ఆం): అఱ.

975. చేతికొన

(సం): కల్మషం - హస్తపుచ్ఛం - న॥ కన్యుషః.

(ఆం): క్రేగయి.

976. బొట్టనవ్రేలు

(సం): అంగుష్ఠః - పు॥ అంగులః.

(ఆం): అంగుటము - వై॥ ఉంగుటము - బొట్టనవ్రేలు - బొటనవ్రేలు - బొటవ్రేల్ - బొట్టవ్రేల్ - పెద్దవ్రేలు - పెనువ్రేలు - బొట్టమనవ్రేలు.

977. చేతివ్రేలు

(సం): హస్తశాఖః - పు॥ కరాంగుళిః - పు॥.

978. జుట్టనవ్రేలు. చూపుడువ్రేలు

(సం): తర్జనీ - ప్రదేశినీ - (పా) ప్రదేశనీ - స్త్రీ॥.

(ఆం): జుట్టనవ్రేలు - జుట్టైనవ్రేలు - జుట్టువ్రేలు - జుత్తైనవ్రేలు - జుత్తనవ్రేలు- ముత్తనియవ్రేలు - మొండీడు.

979. చేతినడిమిఁవేలు

(సం): కర్ణికా – స్త్రీ॥ మధ్యమా – కణికా – స్త్రీ॥ జ్యేష్ఠా.

(అం): నడిఁవేలు – నడిమిఁవేలు – నిడిఁవేలు.

989. ఉంగరపుఁవేలు. దర్భఁవేలు

(సం): అనామికా – స్త్రీ॥ సావిత్రీ. (అం): దబ్బఁవేలు – ఉంగరపుఁవేలు.

981 చిటికెనఁవేలు

(సం): కనిష్ఠా – (పా) కనిష్ఠికా – కనీనికా – కనీనీ – కన్యసా – స్త్రీ॥ ఊర్మికా – స్వల్పాంగుళిః.

(అం): చిటిఁవేలు – చిటికనఁవేలు – చిటికెనఁవేలు – చిటికెన – చిట్టిఁవేలు – పిల్లఁవేలు.

982. ఉప్పలవాయి. (జొట్టనబొట్టనఁవేళ్లనడుము.)

(అం): ఉప్పలవాయి.

983. ఁవేళ్లు. (సమాన్యముగా ఁవేళ్లు.)

(సం): అంగులీ – (ప) అంగులిః – కరశాఖా – స్త్రీ॥.

984. ఁవేలికణుపు

(సం): పర్వావధిః – పర్వగ్రంథిః – స్త్రీ॥.

985. బొటనఁవేలియొక్క అంగుళులయొక్కయును నడుమనుపరిభాగము (అంగుష్ఠాంగుళి మధ్యభాగము.)

(సం): కూర్చః – పు॥.

986. గోరు

(సం): పునర్భవః – (పా) పునర్నవః – కరరుహః – పు॥ నఖః – నఖరః – పు॥ కరేటుః – కరశూకః – కరకంటకః – భుజాకంటః – కామాంకుశః – పు॥ ఖరూలః – కరజః – మహోరాజః – (నఖరము అరుణుని మతమందు (తి॥)

(అం): గోరు.

987. పెంచి దిద్దిన గోరు

(సం): స్మరాంకుశః – పు॥.

988. జేనమూరమొదలైనది

(సం): ప్రమాణం – న॥.

989. అడ్డఁవేలెడు

(సం): అంగులః – మానాంగులః – పు॥.

990. లొడితిలి. (పెనుఁవేలు జొట్టన ఁవేళ్లనడిమి కొలత.)

(సం): ప్రాదేశః – పు॥.

(అం): లొడిత – లొడితిలి – జుట్టిలి – (రూ) జుత్తిలి – జుట్ట – జుట్టె – జుత్త – జుత్తె.

991. జొత్తిలి. (పెనువ్రేలు నడిమివ్రేళ్ళ కొలత.)
(సం): తాలః - పు॥.

992. పెనువ్రేలుదర్భ వ్రేళ్ళ నడిమి కొలత.
(సం): గోకర్ణః - పు॥.
(అం): (దీనికిని లోడితమొదలైనవేవేళ్లు అని ల.నా. బట్టి-తేలుచున్నది. ఈ కొలతలు వివిధ కోశములయందు భిన్నవిధములుగ కనుపించుచున్నవి.)

993. జెత్త. (నాలుగు అంగుళములు.)
(సం): (చతురంగుళీ - ॥). (అం): జెత్త - జెత్తిలి - చత్త - చత్తిరి.

994 జేన. (పదిరెండు అంగుళములు.)
(సం): వితస్తిః - పు॥ (ప) స్త్రీ॥.
(అం): జిట్ట - జేన - నల్లె.

995. చేపుట. (చాచిన వ్రేళ్లుగల అఱచెయ్యి.)
(సం): చపేటః - ప్రతలః - తలః - ప్రహస్తః - ఖర్పరికః - పు॥ తాలికా - స్త్రీ॥ చర్పరీ - స్త్రీ॥ చర్పటః-తాలః - పు॥.
(అం): చప్పట - వై॥ చిదిక.

996. ముక్కుడు చేతులు. (చాచిన వ్రేళ్లుగలిగి కలుపఁబడిన కుడియెడమ యఱచేతులు)
(సం): సంహతలః - (పా) సింహతలః - (స) సంఘతలః - పు॥

997. బొటనవ్రేలువంచి తక్కినవ్రేళ్లు కలిపి చాచిన అఱచేయి.
(సం): పతాకః - పు॥.

998. చేర. పుడిసిలియు. (వంపఁబడిన యఱచెయ్యి.)
(సం): ప్రసృతిః - స్త్రీ॥ (ప) పు॥ చులుకః - పు॥.
(అం): చేర - చేఅ - చారె.

999. పుడిసిలి
(సం): ప్రసృతిః - స్త్రీ॥ (ప) పు॥ చులుకః - పు॥ ప్రసృతః - పు॥ చులః-గండూషః।-
(అం): పుడిసిలి - పుడిసలి - కొడిదిలి - కొణిదిలి.

1000. దోసిలి. (వంచికూర్పఁబడిన రెండు అఱచేతులు)
(సం): అంజలిః - పు॥ పుటితం - న॥.
(అం): దోసిలి - (రూ) దోయిలి - అంజెలి - వై॥ అంజెలికి.

1001. కొడిద. (వంచిన చేర.)
(సం): (నికుంచ్యచతురంగులిః - ॥).
(అం): కొడిద - కొడిదిలి - (రూ) కొణిదిలి.

1002. శుభ్రముగా కడిగిన దోసిలి
(అం): ధౌతబలిః - ధౌతాంజలిః - పు॥.

1003. సగము ముడిచిన చేయి

(ఆం) : ఖేటకః - అర్ధముష్టికః.

1004. సగము ముడిచిన చేతియందలి భేదములు

(ఆం) : కమి - కమిలికి - కుప్ప - లిప్ప - పట్టిలి.

1005. పిడికిలి

(సం) : ముచుటిః సీ॥ ముష్టిః - పు॥ సంగ్రాహః - ఖటః - పు॥ ముస్తుః - పు॥.

(ఆం) : పిడి - పిడికిలి - గుబ్బిలి - గుప్పిలి.

1006. అంగుళము (ఎనిమిదియవలు.)

(సం) : అంగుళః - పు॥.

1007. నాలుగుఅంగుళములు

(సం) : సమః - పు॥.

1008. ఎనిమిది యంగుళములు

(సం) : ధనుర్గ్రహః - దిష్టిః.

1009. పది యంగుళములు

(సం) : క్రకకః - పు॥.

1010. ఇఱువదినాలుగంగుళములు

(సం) : కిష్కుః - అవటః - హస్తః - పు॥.

1011. ముప్పది అంగళముల పొడవుగల

(సం) ; కుత్సః.

1012 నలువదిరెండు అంగుళములు

(సం) : వర్ధకిహస్తః - పు॥ వికిష్కుః - కిష్కుః - క్రకచః - క్రాకచికః.

1013. రెండు మూరలు

(సం) : (సక్తిష్కుః - పు॥).

1104. మూడుమూరలు

(సం) : అలీమకం - న॥.

1015. నాలుగుమూరలు (తొంబదియాఱంగుళములు.)

(సం) : ధనుర్దండః - పు॥ ధన్వాన్తరం - న॥ ధనుః-మ్, న॥ యుగం - ఐశ్వర్యం - న॥ నాలికా - సీ॥.

1016. అయిదుమూరలు (నూటయిఱువదియంగుళములు.)

(సం) : అర్ధహస్తకః - పు॥.

1017. ఎనమిదిమూరలు. (నూటతొంబది రెండు అంగుళములు ౮ మూరలు.)

(సం) ; రజ్జుః - పు॥.

1018. తొమ్మిదిమూరలు

(సం) : నాలికా - స్త్రీ॥.

1019. పదిమూరలు

(సం) : పితృనల్వః - పు॥ దీర్ఘదండః - నిదేశకః - ప్రావేశనికః.

1020. పదునాలుమూరలు (౨ బ్రాళ్లు.)

(సం) : పరివేషః - పు॥.

1021. ఇరువదినాలుగుమూరలు(౬ బ్రాళ్లు)

(సం) : నివర్తనం బలికం - న॥.

1022. ఇరువదిమూరలు

(సం) : నల్వికః.

1023. నలువదిమూరలు

(సం) : స్తోమః - పు॥.

1024. నాలుగువందల మూరలు

(సం) : వంశికః - పు॥.

1025. నాలుగువేల మూరలు

(సం) ; అనాహః - పు॥.

1026. అట్టి ఆనాహములు పది

(సం) : నలాంతరః - పు॥.

1027. మూర (చాఁపఁబడిన అఱచేయిగల ముంజేయి.)

(సం) : హస్తః - పు॥. (ఆం) : మూర.

1028. పిడిమూర (ముడువఁబడిన యఱచేరతోఁగూడినమూర.)

(సం) : రత్నిః - పు॥ (ప) స్త్రీ॥ ముష్టికః - వసుః - పు॥.

(ఆం) : పిడిమూర.

1029. పిడివెలితి మూర (చాఁచినచిటికిన వ్రేలుగల పిడికిలితోఁగూడినమూర.)

(సం) : అరత్నిః - పు॥ (ప) స్త్రీ॥ సరత్నిః.

(ఆం) : పిడితక్కువమూర.

1030. బార (అఱచేతులతోఁగూడుకొని అడ్డముగా చాఁపఁబడిన బుజముల యొక్క నడుము)

(సం) : వ్యామః - దండః - పు॥ వ్యాయామః - వ్యాసః - (దండః - అనఁగా బారెడు.) న్యగ్రోధః.

(ఆం) : బార.

1031. నిలువు మానిసి చేయెత్తు పొడవు. (మీఁదికిఁజాఁపఁబడిన బహువులతోఁ గూడిన అఱచేతులుగల పురుషుని ప్రమాణము.)

(సం) : పౌరుషం - న॥. (ఆం) : నిలువు.

1032. కుత్తుక

(సం) : కంఠః - గళః - పు॥ మణికాననం - న॥ నిగరణః - గరః.

(ఆం) : గొంతు - గొంతుక - కుతిక - కుత్తిక - కుతుక - కుత్తుక-కొలికి-బొంకు.

1033. గొంతుక్రోవి (కంఠనాళము.)

(సం) : (కంఠనాళం - వ్న॥ కృకః - పు॥).

(ఆం) : బొండుగ - (రూ) బొండువ - గొంతుకోలు - గొంతుక్రోవి.

1034. అంగిలి (గొంతులోపలిభాగము.)

(ఆం) : అంగిలి.

1035. అంగిలిగుంట

(సం) : వాలికా - వీరణీ - స్త్రీ॥ గళగర్తః - పు॥ (వీరణీ శబ్దమునకు శ. క. సం
లో కంఠము మొదటి గుంట యని యున్నది.)

(ఆం) : అంగిలిగుంట - నామగుంట - ద్వా॥ వాలిక.

1036. మెడ

(సం) : గ్రీవా - శిరోధిః - కంధరా - స్త్రీ॥ శిరోధరః - పు॥ అవసుపిరా-శిరోధరా
స్త్రీ॥ కాకలం - న॥ కాకలకః - కంఠమణిః - కంఠేగుడః - పు॥.

(ఆం) : అఱు - అఱ్ఱు - మెడ - మెడకాయ.

1037. మూడురేఖలుగలమెడ

(సం) : కంబుగ్రీవా - స్త్రీ॥.

1038. అంటుమెడ (అణఁగినమెడ.)

(ఆం) : అంటుమెడ.

1039. మెడపొంపు (మెడయొక్క అగ్రభాగము మెడవెనుకభాగమనిల-నా

(ఆం) : మెడవంపు - మెడపొంపు - పొంపు.

1040. ముచ్చెనగుంట (మెడవెనుకప్రదేశము.)

(ఆం) : ముచ్చెనగుంట.

1041. పెడతల

(సం) : అవటుః - పు॥ కృకాటికా - ఘాటా - స్త్రీ॥ శిరః పీఠః - పు॥.

(ఆం) : పెడతల.

1042. ముచ్చిలిగుంత (పెడతలయందలి గుంత.)

(ఆం) : ముచ్చిలి - (రూ) ముచ్చిలిగుంత.

1043. నోరుముఖము

(సం) : వక్త్రం - ఆస్యం - వదనం - తుండం - ఆననం - లపనం - ముఖం - ?
ణం - న॥ ఘనం-తీరం - ద్విజాలయం.

(ఆం) : ముగము - వై॥ మొగము - మోము - మొగ-మెకము - వాయి.

1044. **భోగముదానిముఖపద్మము**

(సం): కరటః - పు॥ శోభకృత్ - త్, పు॥.

1045. **నత్రికియొక్క ముఖము**

(సం) : చర్వణమ్ - న॥.

1046. **మోర (నిందయందు మనుష్యునిముఖము.)**

(ఆం) : మోర - మొర - మొరసు.

1047. **ముసురుమూతి. (కోపవికారముగలముఖము.)**

(ఆం) : ముసురుమూతి.

1048. **చిప్పమూతి. (కళాహీనమగుముఖము.)**

(ఆం): చిప్పముఖము - చిప్పమూఁతి.

1049. **పాడుమొగము (బొట్టులేనిమొగము.)**

(ఆం) : పాడుమొగము.

1050. **నోరుమూతి**

(సం) ; (వక్త్రం - న॥).

(ఆం) : వాయి - వా - వై ॥ నోరు - మూతి.

1051. **వంకరనోరు**

(ఆం) : పొలునోరు.

1052. **బొక్కినోరు (పండ్లులేనినోరు.)**

(ఆం) : బొక్కినోరు.

1053. **తొట్టి. (ముందటిపండ్లులేనినోరు.)**

(ఆం) : తొట్టి.

1054. **నిండిననోరు**

(ఆం) : బోక్క - బొక్కు.

1055. **పెడమోము పరాఙ్ముఖము**

(సం) : (పరాఙ్ముఖమ్ - న॥).

(ఆం) : అరగలి - పెడమోము - పెడము - మాఱుమొగము - మోరత్రోపు
కొదుగు - కొతుకు - జుడుఁగు - జుణుఁగు.

1056. **మోరత్రోవు (పరాఙ్ముఖత్వము.)**

(ఆం) : మోరత్రోపు.

1057. **మొక్కట్టు. (ముఖవైఖరి)**

(ఆం) : మొక్కట్టు.

1058. **ముఖమధ్యము**

(సం) : శంఖః - పు॥.

1059. మొగ (అప్రాణివస్తుముఖము.)

(అం): మొగ.

1060. మొగవు (హారాదుల ముఖ భాగము.)

(అం): మొగవు.

1061. ముక్కు

(సం): ఘ్రాణం - న॥ ఘోణా - గంధవహా - నాసా - నాసికా - నసా - గంధనాళీ - గంధజ్ఞా - వికూణికా - సింఘిణీ - స్త్రీ॥ (నస్యా-) ధమనీ - వ్న॥ నాసిక్యం - న॥ వక్రః - విఘూణికా - సింఘాణీ - నకుటకం.

(అం): ముక్కు - ముకు.

1062. చెఱను (ముక్కురంధ్రము.)

(సం): (నాసాపుటం - న॥) పూర్ణికా - నాసాగోణీ - స్త్రీ॥ ధమనః - పు॥.

(అం): ముక్కుఁజెరమ - చెరమ - ముంజెరము - ముక్కరము - పొటము - ముకుఁగ్రోళ్లు - ముకుఁగోళ్లు - చెఱమ - ముకుఁజెరమ.

1063. బుజ్జుముక్కు (పెద్దరంధ్రములుగలముక్కు).

(సం): సౌఖ్యా - స్త్రీ॥. (అం): బుజ్జుముక్కు.

1064. నడ్డిముక్కు

(సం): వికూణికా - స్త్రీ॥.

1065. చిన్నముక్కు

(సం): మందా - స్త్రీ॥.

1066. నాసామూలము సోణము

(అం): సోణము - వై.

1067. ముక్కుచివర

(సం): మహిః - స్త్రీ॥ దృష్టిబంధః - పు॥.

1068. ముక్కులోపలినాళము

(సం): దూళీ - దోళీ - స్త్రీ॥.

1069. ఇల్లిముక్కు (పగిలి నెత్తురు కాఱెడి ముక్కులోపలిభాగము)

(అం): ఇల్లిముక్కు.

1070. ముక్కుయొక్క కుడిరంధ్రము

(సం) రవిః - పు॥ పింగళా - సూర్యనాడీ - స్త్రీ॥.

1071. ముక్కుయొక్క ఎడమరంధ్రము

(సం): ఇడా - ఇందునాడీ - స్త్రీ॥.

1072. ముకుగోళ్లుపైకెగసియుండు ముక్కు

(సం): వికృష్టా - స్త్రీ॥.

1073. పెదవి

(సం) : ఓష్ఠః - అధరః - రదనచ్ఛదః - దశనచ్ఛదః - పు। వాగ్దలం-దశనవాసః-
స్॥ దంతవాసః - స్, న॥ దంతచ్ఛదః - పు॥ దన్తవస్త్రం - న॥.

(ఆం) : పెదవి - మోవి . కెమ్మోవి - అదరము - వై॥ వాతెఱ - వాతెర - పలు
దెఱ - పలుదెర - పలుకప్పు - పల్కప్పు - పలువలువ - (రూ) పల్వల్వ.

1074. స్త్రీయొక్క అధరము

(సం) : స్వాదుః - పు॥.

1075. ఔడు (పెదవి క్రిందిచోటు)

(ఆం) : ఔడు - అవుడు.

1076. మోవితేనె

(సం) : వక్త్రాసవః - పు॥ అధరమధు. (ఆం) : చెందమామగ్రుక్కిళ్లు - బ॥.

1077. గడ్డము

(సం) : చిబుకం - న॥ చుబుకం - చబుకం.

(ఆం) : గడ్డము - గద్దువ. (గడ్డపు వెండ్రుకలకును నివియే పేళ్లు.)

1078. పిల్లగడ్డము. (నడుమమాత్రం కొంచెము వెంట్రుకలు గల గడ్డము.)

(ఆం) : పిల్లగడ్డము.

1079. పాలబుగ్గలు (లేత బుగ్గలు.)

(ఆం) : పాలబుగ్గలు.

1080 చెక్కిలి బుగ్గలు

(సం) : గండః - గల్లః - కపోలః - పు॥.

(ఆం) : చెక్కు - చెక్కిలి - చెలిపి - చెరవ - చెంక - చెంప - లెంప - గౌద -
గవుద - గరుపు - బుగ్గ - (రూ) పుక్క.

1081. లొట్టపడెడుదౌడ

(సం) : కూపగండః - పు॥.

1082. పుక్కిలి. (బుక్కలోపలి భాగము)

(ఆం) : పుక్కిలి.

1083. వెలిదవుడ. (చెక్కిళ్ల మీఁది భాగముగాని వెనుకటి భాగముగాని.)

(సం) : హనుః - పు॥ (ప) స్త్రీ॥ (కుంజః - ॥) ఖర్గీ - స్త్రీ॥ (దీనికి న. శ. సం లో
నేత్రాధోదేశః. కటుమర్లు అని వ్రాసియున్నది.)

(ఆం) : కటమర - కటుమర - పడఁత.

1084, పండ్లు

(సం) : రదనాః - దశనాః - దంతాః - రదాః - ఖరవః - వక్త్రఖురాః- జంభాః-
హానవః - ద్విజాః - పు॥ బ॥ ఖాదనః - పు॥ దంశాః - మల్లాః.

(ఆం) : పల్లు - పలు - ఔడు.

1085. ముందటినాలుగుపండ్లు
(నం): రాజదంతాః - పు, బ॥.

1086. కోఱ
(ఆం): (దంష్ట్రా - స్త్రీ॥), (ఆం): కోఱ.

1087. కోఱల ప్రక్క పండ్లు
(నం): జంభాః.

1088. పాలపండ్లు (పుట్టుదంతములు)
(ఆం): పాలపండ్లు - బ॥.

1089. దౌడపండ్లు (ప్రక్కపండ్లు.)
(ఆం): దౌడపళ్లు - బ॥.

1090. మిట్టపండ్లు (ముందటికి వచ్చిన పళ్లు.)
(ఆం): మిడిపండ్లు - మిట్టపండ్లు.

1091. దవుడలు
(నం): తాలు - ఉ॥ (ప) న్॥ కాకుదం - న॥.
(ఆం): దాలువ - వై॥ దవడ - దవుడ - దౌడ - తాలువు.

1092. అక్కిలి (దవుడల మూలం.)
(నం): (తాలుమూలం - న॥). (ఆం): అక్కిలి - అంకిలి - అంకు.

1093. చేప్పరింత (దవుడల తాలింపు.)
(ఆం): చేప్పరింత.

1094. పుక్కిలింత
(నం): గండూషః - పు॥ ముఖపూరణః - పు॥ చలుః - పు॥.
(ఆం): బుగ్గ - పుక్క - పుక్కిలింత - పుకిలింత.

1095. నాలుకమొదలు
(నం): వటిః - ఉపజిహ్వికా - ప్రతిజిహ్వా - స్త్రీ॥.

1096. నాలుక
(నం): రసజ్ఞా - రసనా - జిహ్వా - లోలాకాకుః - సుధాస్రవా - ప్రతిజిహ్వికా - రాజిః.
(ఆం): నాలుక - నాల్క - నాలిక - నాలువు.

1097. కొండనాలుక
(నం): ఘంటికా - సూనా - శూనా - శుంబికా - లంబికా - వులా - గోగండా - గళశుండికా - ఉత్పాదికా - ఉద్దేహికా - దిపీ - స్త్రీ॥ ఉపజిహ్వాకః - పు॥.

1098. సెలవులు. (పెదవియొక్క కడపటి భాగములు)
(నం): సృక్వ - న్॥ (పా) సృక్వి - న్. న॥.
(ఆం): సెలవి - వై॥.

1099. నుదురు

(సం): లలాటం - అలికం - (ప) అళీకం - ఫాలనం- న॥ భాలః-పు॥ మహాశంఖం- న॥ గోధిః - తిలకాశ్రయః - పు॥ రరాటీ - స్త్రీ॥.

(ఆం): నొసలు - నెన్నొసలు - పెన్నొసలి - నెన్నుదురు - నుదురు.

1100. స్త్రీయొక్కనుదురు

(సం): కస్తూరి - స్త్రీ॥.

1101. మూడురేఖలుగల నొసలు

(సం): త్రిపతాకం - న॥.

1102. కటుమర్లు. (కంటిక్రిందిప్రదేశము.)

(సం): ఋగీ - స్త్రీ॥. (ఆం): కటుమర్లు.

1103. కనుబొమ (కంటి మీఁది భాగము.)

(సం): భ్రూః - నీలీ - స్త్రీ॥ ఝిల్లికా.

(ఆం): బొమ - బొమ్మ - కనుబొమ.

1104. కనుబొమ్మల నడుము

(సం): కూర్చం - పు॥ కూర్పం - న॥ ఊర్ణా - స్త్రీ॥.

1105. దానిక్రింది భాగము

(సం): ప్రవాహుః - పు॥.

1106. కంటిగ్రుడ్డు

(సం): తారిణీ - స్త్రీ॥ లోచకః - పు॥ అక్షితారా - స్త్రీ॥గోళకం- న॥ ప్రేతాకూటః- పు॥ బిడాలకః.

(ఆం): గ్రుడ్డు - గుడ్డు.

1107. కంటి నల్ల గ్రుడ్డు

(సం): తారకా - కనీనికా - స్త్రీ॥. (ఆం): కంటికలక - నల్లగ్రుడ్డు - ద్వ॥

1108. మిడిగ్రుడ్డు (ముందటికి కుటికిన కంటి గ్రుడ్డు.)

(ఆం): మిడిగ్రుడ్డు.

1109. కంటిపాప

(సం): కామనికా - కనీనికా - స్త్రీ॥ (తారక -).

(ఆం): అబ - పాప - కంటిపాప.

1110. కనుపాప (కంటిలోనిప్రతిమ.)

(ఆం): కనుపాప - పూప.

1111. పొర

(సం): (పటలం - న॥). (ఆం): పొర - పర.

1112. నేత్రమందలి రేఖ

(ఆం): పెర.

1113. కన్ను

(సం) : లోచనం - నయనం - నేత్రం - ఈక్షణం - చక్షుః - స్॥ అక్షి - న్॥ అంబకం - అంజికం - న॥ దృష్టిః - స్త్రీ॥ దైవదీపః - నిరూపణః - పు॥ దృక్ - శ్, స్త్రీ॥.

(అం) : కన్ను - కను - కల్లు.

1114. చూపు

(సం) : దృష్టిః - స్త్రీ॥ దృక్ - శ్, స్త్రీ॥.

(అం) : చూపు - చూడ్కి - చూట్కి - చూడికి - కనుకలి - కనుఁజాటు - కానుపు - (రూ) కాన్పు - పొడ - నిగా.

1115. మ్రాగన్ను (సోలినకన్ను.)

(అం) : మ్రాంగన్ను.

1116. మెల్లకన్ను

(అం) : గిల్లకన్ను.

1117. లొట్టకన్ను (లోపలికి పోయిన కన్ను.)

(అం) ; లొట్టకన్ను.

1118. అరగన్ను (సగముమూయఁబడిన కన్ను.)

(అం) : అరగన్ను.

1119. చూపులలోని భేదములు

(సం) : త్రాత్రా - స్త్రీ॥.

1120, కన్నీళ్లు

(సం) : అశ్రు - స్॥ అస్రు - న్॥ అస్రం - (ప) అశ్రం - నేత్రాంబు - న్॥ న॥ అశ్రిః - పాలిః - ప్య॥ బాష్పః - పు॥ రోదనం - లోచం - న॥ లోత్రం - న॥ లోతః - పు॥ నాశేతం - న॥ ఆస్రం - న॥ నయనోదకం.

(అం) : కన్నీరు - కన్నునీరు - నీరు.

1121. ఱెప్ప

(సం) : పుటః - నేత్రచ్ఛదః - పు॥ వర్త్మ - న్, న॥ దృక్ఛదః - పు॥ వర్త్మనీ - స్త్రీ॥.

(అం) : ఱెప్ప - రెప్ప - కంచెర - కనురెప్ప.

1122. కనుబొట్టలు (కంటిపైక్రింది ఱెప్పలు.)

(సం) : కనుపొట్టలు.

1123. కడగన్ను (కంటియొక్క కడలు.)

(సం) : అపాంగః - పు॥. (అం) : కడకన్ను - కడగన్ను - క్రేఁగన్ను.

1124. కడగంటి చూపు

(సం) : కటాక్షః - కాక్షః - కేకరః - పు॥ బర్బరాటః-వర్కరాటః-వికూణనం-న॥

(అం) : కంటితుద. (శ. ర. ములో క్రేఁగన్ను కటాక్షమని యున్నది.)

1125. **ఱెప్పపాటు**

(సం) : నిమిషః - నిమేషః - పు॥ నిమీలనం - న॥.
(ఆం) : నిముసము - వై॥ ఱెప్పపాటు - ద్వా॥.

1126. **తుంటి.** (కంటి పార్శ్వ భాగము.)

(ఆం) : తుంటి-రొండి - మలుగు.

1127. **ఓరచూపు** (వంకరచూపు.)

(సం) : (వక్రదృష్టిః - స్త్రీ॥). (ఆం): ఓరచోపు - వాలుచోపు.

1128. **పాదిచూపు** (**ఉగ్రదృష్టియు భేదదృష్టియు.**)

(ఆం) : పారిచూపు.

1129. **మెల్లచూపు**

(ఆం) : గిల్ల చోపు.

1130. **తేఱుచూపు** (తేరకొనఁజూచుట.)

(ఆం) : తేఱచోపు.

1131. **కొలికి.** (**ముక్కునంటిన కంటిమూల.**)

(సం) : చర్వితం - ఘంటాపథం - నేత్రమూలం - న॥ (ముక్కువైపు కొలికి.)
(ఆం) : కొలికి.

1132. **మిఱ్ఱుచోపు.** (ఊర్ధ్వదృష్టి.)

(ఆం): మిఱ్ఱుచోపు.

1133. ప్రథమదృష్టి

(ఆం) : ఎలగోలచూపు.

1134. **అడ్డపాప.** (**దూరదృష్టిలేని కన్నులు లోనగు వాని పాప.**)

(ఆం) : అడ్డపాప.

1135. **కన్నులుమూయుట**

(సం) : నిమీలనం - న॥.

1136. **కనురెప్పలు విచ్చేట**

(సం) : ఉన్మేషః - పు॥.

1137. **పులకార్చుట.** (కారపువస్తువులు కంటిలో పడినప్పుడు కొంచెమ కొంచెముకంటిని మూయుటయు తెఱచుటయు.)

(ఆం) : పులకార్చుట.

1138. **మెల్ల.** (కంటికడ కొఱగినది.)

(ఆం) : మెల్ల.

1139. **చెవులు**

(సం) : కర్ణః - శబ్దగ్రహః - ధ్వనిగ్రహః - పు॥ శ్రోత్రం - శ్రవణం - శ్రవః స్, న॥ శ్రుతిః - స్త్రీ॥ శబ్దాధిష్ఠానం - న॥ శ్రోతః ॥ స్, న॥.

(ఆం) : చెవి - వీను - లాంగరి - జానుగ - జానుగు - ఉలివులాగ.

1140. గూబ (చెవిమొదలు.)

(సం) : కర్ణమూలం - కర్ణజాహం - న॥. (ఆం) : గూబ.

1141. చెవికొణక (చెవిపైకొన.)

(సం) : వేష్టనం - న॥. (ఆం) : కొనచెవి - చెవికొణక.

1142. చెవితమ్మె (క్రిందికొన.)

(సం) : కుండలినీ - పాలికా - పాలిః - స్త్రీ॥. (ఆం) : చెవితమ్మె.

1143. పెడచెవి (చెవివెనుకటి భాగము.)

(ఆం) : పెడచెవి.

1144. చెవిరంధ్రము

(సం) : ఖటికా - స్త్రీ॥ శష్కులీ - స్త్రీ॥ ఋషభః - పు॥.

1145. తల

(సం) : ఉత్తమాంగం - శిరః - స్॥ శీర్షం - న॥ మూర్ధా - న్, పు॥ మస్తః
పు॥ (వ) మస్తః - పు॥ కం - కరణత్రాణం - న॥ ఉష్ణీషం - అఘత్ర
న॥ మస్తికః - పు॥ ముండః - పు॥.

(ఆం) : సిరము - వై॥ సిరము - తల - తలకాయ - నెత్తి- నెత్తికాయ - పో

1146. కణత (తలయొక్క ప్రక్క)

(సం) : కణం - న॥ - శంఖః - పు॥ అలిః.

(ఆం) : కడత - కణత - కడక.

1147. ఔదల (తలయొక్క పైభాగము).

(ఆం) : ఔదల - అవుదల - ముందల.

1148. పెడతల (తలవెనుకభాగము.)

(సం) : నాపితకోలికా - స్త్రీ॥. (ఆం) : పెడతల.

1149. ఉచ్చి

(సం) : (బ్రహ్మరంధ్రం - న॥).

(ఆం) : ఉచ్చి - ఔదల - నడినెత్తి - నడిగుంట - నడుగుంట - నచ్చన - ను
చోడు - సోడు - మాడపట్టు.

1150. వెంట్రుక

(సం) : చికురః - కుంతలః - వాలః - కచః - కేశః - శిరోరుహః - పు॥ కృశ
స్త్రీ॥ శిరసిజః - శిరసిరుహః - కంజః.

(ఆం) : వెంట్రుక - వెండ్రుక - వెరక - నెఱక - నెఱి-నెఱులు - బ॥ (కురు
వేనలి).

1151. కేశరాజము

(సం) : పరరుః - కేశరాజః - పు॥.

1152. కేశమూలములు. గురుసులు

(అం) : గురుసులు.

1153. చేట్టువెంట్రుకలు నెఱులు

(అం) : నెఱులు - బ॥.

1154. జుంజూరు వెంట్రుకలు (సంస్కారహీనము లైవిరియంబడిన శిరోజము…

(అం) : జొంజూరువెంట్రుకలు - బ॥.

155. చింపిటి (నిప్పు సోఁకినట్లుండు కొనలు గలిగి విరుసెక్కిన చిన్న వంకర వెంట్రుకలు.)

(అం) : చింపిటి - చిట్టి - జొంజెఱు - బరికె.

1156. వెంట్రుకల గుంపు

(సం) : కైశికం - కైశ్యం - న॥ పర్దః - పు॥ ఝుల్లరీ - స్త్రీ॥ ఝుంపటిః - … తువః.

1157. కురులు. నెఱికురులు

(సం) : అలకాః - పు॥ (ప) న॥ చూర్ణకుంతలాః -పు, బ॥ కర్కరాలాః-బర్బరా…

(అం) : కురులు - బ॥.

1158. ముంగురులు (నొసటి మీఁద వ్రాలెడికురులు.)

(సం) : భ్రమరకాః - కురుళాః - పు, బ॥ భ్రమరాళకాః.

(అం) : ముంగురులు.

1159. కూఁకటి చిప్పకూఁకటి నెఱులు

(సం) : కాకపక్షః - శిఖండకః - పు॥ శిఖండః.

(అం) : కుంకటి - కూఁకటి - చిప్పకుంకటి - చిప్పకూఁకటి - పిల్లజుట్టు - చేంచే చేంచుకురులు.

1160. తుఱుము కొప్పు

(సం) : కబరీ - స్త్రీ॥ కేశవేశః - కబరః - కేశగర్భకః - చూడాపాశః - కూటకః పు॥ కవరకీ - వందీ - స్త్రీ॥ కేశబంధనం - న॥ కర్పరీ - స్త్రీ॥.

(అం) : తుఱుము - కొప్పు - క్రొవ్వెద - వెద - మూల (వేనలి -).

1161. పువ్వులు ముడిచినకొప్పు

(సం) : రుంఛః - తురంభః - కుసుమగర్భకః - పు॥.

1162. కొప్పుముడి జెడముడియు

(సం) : పరుః - పు॥.

1163. కీలుగుంటు. జోరుగా ముడిచిన వెంట్రుకల ముడి

(సం) : ధమ్మిల్లః - పు॥ శిరస్యం - శీర్షణ్యం - న॥.

(అం) : కీలుగంటు - (రూ) కీల్గంటు - ద్వ॥ నూనెముడి - ద్వ॥.

1164. జారుముడి (వదులుముడి.)

(ఆం): జారుముడి.

1165. చంపకొప్పు (ప్రక్క కొలఁగించి వేసినకొప్పు)

(ఆం): చంపకొప్పు.

1166. ఇంకను అందలి రకములు

(ఆం): వెన్నగంట - జొల్లెము - (రూ) జొల్లెము - క్రొమ్ముడి - వెద.

1167. సేసకొప్పు (కొండెసిగ.)

(ఆం): సేసకొప్పు.

1168. వెండ్రుకలముడి

(సం): (గ్రంథిః - ॥) సంధితః - పు॥. (ఆం): ముడి - గంటు.

1169. కీలుగంటు (మౌక్తికదామాదులచేఁ గట్టఁబడిన వెండ్రుకలు.)

(సం): ధమ్మిలః - పు॥ (కేశకూటః).

1170. వెండ్రుకల ముడులలోని రకములు

(ఆం): కొండి - (రూ) కొండియ - ఇదిరాజులు లోనగువారు మొగముతట్టువేసి కొనెడు ముడి. కోరకొండె-కోరసిగ - ఇది బిడ్డలు లోనగు వారి ముఖ పార్శ్వమునకు వేసెడుముడి.

1171. సిగ. జుట్టు

(సం): శిఖా - చూడా - కేశపాశీ - స్త్రీ॥ - కేశీ - కముజా - శిఖండీ - ఈ, స్త్రీ॥. (ఇ - ఈ - శబ్దములకు జుట్టు ముడియని వై॥ టీక).

(ఆం): జుంజురు - సిక - సిగ - వై॥ జుట్టు - చేంచే - జొంజెరుసిక.

1172. వ్రతుల యొక్క జడ

(సం): జటా - సటా - పు॥ కోటిరః - పు॥ స్త్రా - స్త్రీ॥ జాలినీ - గరుడా.

(ఆం): జడ - తిరి.

1173. పాపట

(సం): సీమంతః - పు॥ కేశపద్ధతిః - స్త్రీ॥.

(ఆం): పాపట - సేస.

1173. వేనలి (అల్లిన జడ.)

(సం) వేణీ - (పా) వేణిః - ప్రవేణీ - (పా) ప్రవేణిః - స్త్రీ॥.

(ఆం): వేనలి.

1175. పింపిణీ (అందలి భేదము.)

(ఆం): పింపిణీ.

1176. జడతో చుట్టిన చుట్ట

(ఆం): చొల్లియము - (రూ) చొల్లెము.

1177. **ఒకటి నొకటి గలియని వెంట్రుకలు**

(సం) : శీర్షణ్యాః - శిరస్యాః - పు॥.

1178. **గిరదా.** (గుండ్రని జొట్టును చెట్టియుండెడు వెంట్రుకలు.)

(అం) : గిరదా - గ్రా॥.

1179. **పిలకజుట్టు**

(సం) : చూలికా - స్త్రీ॥.

1180. **పలుచేని జొట్టు**

(సం) : పర్పరీ - వల్లరికా.

1181. **పెరుగుచున్న జొట్టు**

(సం) : చోచుః - బాలకూర్చాలః - పు॥.

1182. **అందమైన జుట్టు**

(సం) : ప్రలోభ్యం - శిరస్యం - శీర్షణ్యం - న॥.

1183. **జెడ.** (ఒకటితో నొకటి యంటుకొనిన వెంట్రుకల చుట్టు.)

(అం) : జెడ.

1184. **జెడముడి.** (గుండ్రముగా ముడిచిన జెడలముడి)

(అం) : జెడముడి.

1185. **పాశము మొదలైనవి.** (కచశబ్ద పర్యాయములఁ వెంట్రుకల ప్రేళ్ల మీఁద బ్రయోగింపఁబడు సమూహవాచకపదములు.)

(సం) : ఉ - కేశపాశః - పాశః - పక్షః - హస్తః - కేశపక్షః - కుంతలహస్తః - పు॥. వెంట్రుకల సమూహమని యర్థము.

1186. **బొచ్చె.** (ఒడలఁ బుట్టిన వెంట్రుకలు.)

(సం) : తనూరుహం - రోమ - న్॥ లోమ - న్, న॥.

(అం) : బొచ్చె - త్రుప్పుడు.

1187. **ఉన్ని.** (గొఱ్ఱెబొచ్చె.)

(అం) : ఉన్ని.

1188. **నూఁగారు**

(సం) : రోమావళిః - రోమరాజిః - స్త్రీ॥ కాలికా.

(అం) : ఆరు - నూఁగారు - నూఁగాఱు.

1189. **గడ్డమును మీసమును**

(సం) : శ్మశ్రు - న్॥ వ్యంజనం - న॥ అవచూలః - పు॥.

(అం) : మీస - మీసము.

1190. **గడ్డము**

(సం) : చోటః - పు॥ శింగి - న్॥ శింఘాణం - న॥.

(అం) : గడ్డము - గడ్డువ.

మీసకట్టు. (మీసముయొక్క యేర్పాటు.)

(అం) : మీసకట్టు.

1192. అరమీసలు. (నఱసిన మీసములు)

(అం) : అరమీసలు.

1193. పిల్లిగడ్డము

(అం) : చాపురుగడ్డము - పిల్లిగడ్డము - మేకగడ్డము.

1194. దాడి. (గడ్డముమీఁది వెంట్రుకలు.)

(అం) : దాడి - గ్రా॥.

1195. ఱెప్పవెంట్రుక

(సం) : పక్ష్మ - న్, న॥ వల్గు - న, న్॥.

1196. కొరి. (ఱెప్ప నడిమి వెంట్రుక).

(సం) : అర్మ - న్, న॥ వల్గు - న్, న॥ (రెండవ శబ్దమునకు పక్ష్మరోమమని స. శ. స.)

(అం) : కొరి.

1197. తొంగలిఱెప్ప. (పెద్దపక్ష్మము.)

(అం) : తొంగలిఱెప్ప.

1198. సుడి. (ఒడలియందు గుండ్రగ తిరిగియుండు వెంట్రుకలు.)

(సం) : ఆవర్తః - పు॥. (అం) : సుడి - తిరి.

1199. కడుపుమీఁద నుండుసుడి

(సం) : ఉదానః - ఉదరావర్తః - పు॥.

1200. కనుబొమలమధ్యమునందలి సుడి

(సం) : ఊర్ణా - ఊర్ణా - స్త్రీ॥.

1201. ఆతు. (స్త్రీపురుషుల గుహ్యాంగమునందలి వెంట్రుక.)

(అం) : ఆతు.

1202. వేషము. (వస్త్రమాల్యాదులచేతనైన యొప్పిదము.)

(సం) : ఆకల్పః - వేషః - (ప) వేశః - పు॥ నేపథ్యం - ప్రతికర్మ - న్, ॥ ప్రసాధనం - న॥.

(చివర శబ్దములు ౨ తిలకపత్రరచనాదులకు పేళ్లని కొందరు.)

(అం) : వేసము - వై॥ బేసము - బారిసము - బోరిసము - వాలకము-వేడబము-కోలము.

1203. మాఱువేషము

(సం) : భూమికా - స్త్రీ॥. (అం) : బూమియ - (రూ) బూమె - వై॥.

1204. డంబము. (స్థితికి మించిన వేషము.)

(సం) : డంబరః - పు॥. (అం) : డంబు - డంబము - డబ్బు - డాబు.

1205. తిలకపత్రరచనాదులు. పసదనము

(అం) : పసదనము - కయిసేఁత - (రూ) కైసేఁత.

1206. అలంకరించువాఁడు

(సం) : అలంకర్తా - ఋ॥ అలంకరిష్ణుః - (ఇది మొదలు రోచిష్ణు శబ్దమువరకు గల శబ్దములు త్రి॥).

1207. అలంకరింపబడినవాఁడు

(సం) : మండితః-ప్రసాధితః-అలంకృతః - భూషితః - పరిష్కృతః - సంస్కృతః.

1208. భూషణాదులచేత ప్రకాశించుచున్నవాఁడు.

(సం) : విభ్రాట్ - జ్॥ భ్రాజిష్ణుః - రోచిష్ణుః.

1209. అలంకరించుట

(సం) : భూషణం - న॥ (పా) భూషా - అలంక్రియా - స్త్రీ॥.

(అం) : క్రింద చెప్పఁబడు పేళ్లే భూషణము అలంకారము అని ల-నా-)

1210. సొమ్ములు

(సం) : అలంకారః - పరిష్కారః - పు॥ ఆభరణం - విభూషణం - మండనం - న॥ భరండః - ఆబంధః - పు॥ రుచకః - పు॥.

(అం) : తొడగు - తొడుగు - తొడువు - తొడు - ఒడమి - ఒడమె - పాటన - నగ-నీటు - వన్నె - వన్నియ - కయిసేఁత - (రూ) కైసేఁత - మిన్న - సొమ్ము - రవణము - ఒప్పిదము - చిన్నిదము - చిన్నిపువు - చిన్నిపూఁజేకు - హావణిక - గ్రోవులు - బ॥.

1211. ఎరవు. (ఒకటి రెండు దినములు వాడుకొనుటకై యడిగి తెచ్చుకొనెడి సొమ్ము.)

(అం) : ఎరవు.

1212. తిరుకాపు. (భగవంతునియొక్క అలంకారములు)

(అం) : తిరుకాపు.

1213. రత్నాలసొమ్ము

(అం) : జోవాహిరి - (రూ) జవాహిరి.

1214. కిరీటము

(సం) : మకుటం - (పా) ముకుటం - కోటీరం - న॥ కిరీటం - పు॥ మౌళిః - పు॥ ఉష్ణీషం - న॥ ఉపభృత్ - త్.

(అం) : తలకట్టు.

1215. తలమానికము

(సం) : చూడామణిః - పు॥ శిరోరత్నం - న॥.

1216. కలికి. (కొంగ తలయీఁకె)

(అం) : కలికి.

1217. సిగపూలు. (శిఖయందు కట్టెడు భూషణము)
(ఆం) : సిగపూలు.

1218. శిరోభూషణవిశేషము
(సం) : స్వస్తికః - త్రికోణకః - పు॥.

1219. మేరువ. (శిఖరమునందుండెడు మణి)
(ఆం) : మేరు - మేరువు - సారువ.

1220. కుచ్చెలు. (స్త్రీలు జడయందు చేర్చి యల్లుకొను భూషణవిశేషము.)
(ఆం) : కుచ్చులు - బ॥.

1221. మేరువు. (హారముయొక్క నడిమి నాయకము)
(సం) : తరలః - పు॥ నాయకం - నపు॥. (ఆం) : మేరు - మేరువు - సారువ.

1222. సవరము
(ఆం) : సవరము - జల్లి.

1223. అఱడు. (జడమీఁది కుచ్చెపూస.)
(ఆం) : అఱడా - (రూ) అఱడు.

1224. కుచ్చె. (పట్టు మొదలగువాని కుచ్చె.) స్త్రీలు జడయందు చేర్చి అల్లుకొను భూషణము)
(సం) ; (కుంచికా - స్త్రీ॥) (ఆం) : కుచ్చె - జల్లి - కుంచియ - కుంచె.

1225. జడబిళ్ల. (కొప్పున నలంకారార్థమై పెట్టు సువర్ణాదిరచిత వలయము.)
(సం) : బాలపాశ్యా - పారితథ్యా - స్త్రీ॥.

1226. ఇందలి విశేషములు
(ఆం) : రాగిడి - మొగలిఱేకు - జడబిళ్ల - జల్లి - జల్లియ - సూసకతురాయి - ముత్యాలకుచ్చె - కొప్పువల - పాపటబొట్టు - జిలిబిలి - చేరుచుక్క - చేమంతిబిళ్ల.

1227. నొసటఁగట్టుబాసికము. పాపటబొట్టును.
(సం) : పత్త్రపాశ్యా - లలాటికా - శంఖచరీ - స్త్రీ॥ లలామకం - న॥ శుభికా - స్త్రీ॥
(ఆం) : బాసికము.

1228. రావిరేఖ (చిన్నవాండ్రు నుదుట నుండుచేకొనుభూష)
(ఆం) : రావిరేక - రారేక.

1229. పాపటబొట్టు
(సం) : (లలాటికా - స్త్రీ॥).
(ఆం) : చేరుచుక్క - (రూ) చేర్చుక్క - చుక్కచేరు - పాపటచేలు - పాపటబొట్టు - జిలిబిలి - జిల్లి - బిందీ.

1230. జీవ (జడ బిళ్లలోనగువానిచుట్టు ఏర్పఱచెడు అంచు.)
(ఆం) : జవ.

1231. **చెవులకమ్మ**

(సం): కర్ణికా - కర్ణపాలీ - కర్ణాదూః - స్త్రీ॥ తాళపత్రం - న॥ తాటంకః - కర్ణదర్పణః - పు॥ కర్ణభూషణమ్ - న॥ కర్ణపూరః - పు॥ తాడంకః.

(ఆం): కమ్మ.

1232. **రత్నాలకమ్మ**

(ఆం): పంజులకమ్మ - పోఁజులకమ్మ - కమ్మపంజెలు - బ॥.

1233. **కర్ణపత్రములు. చెవియాకు**

(ఆం): విచ్చుటాకు - చెవియాకు - చెవ్వాకు.

1234. **పోఁగులు (పురుషకర్ణాభరణములు.)**

(సం): కుండలం - కర్ణవేష్టనం - న॥ పులస్త్రిః - ప్స॥.

(ఆం): ప్రోఁగు - పోఁగు - తమ్మంటు.

1235. **తద్విశేషములు (పోఁగులలోని రకములు.)**

(ఆం): కంటీలు - గంటీలు - బ॥ ఒంట్లు - పోగులు - చౌకట్లు - బ॥ చవుకటులు - చౌకటులు - చౌకట్టులు.

1236. **చెంద్రిక (కమ్మపైదుద్దు.)**

(ఆం): చెందిరిక - చెంద్రిక.

1237. **కర్ణభూషణవిశేషములు**

(సం): ఉత్క్షిప్తికా - స్త్రీ॥ కర్ణాకః - పు॥ మొదలైనవి.

(ఆం): ముర్వ - ముర్వు - గుమ్మతీలు - చెవులపూవులు - చెవ్వులపువ్వు - బుగడ - బొగడ - బవిరె - రావిరేక - రారేక - అంటుజోడు - అంటుపోఁగులు - బ॥ కత్తెరబావిలీ - బావిలీ - కుంచెనకుచ్చులు - కుచ్చులు - బ॥ మద్దికాయలు - బ॥ బావిలీగొలుసు - కుంపెన - జుమికీలు - కుంచెన - పడగదుద్దులు - బ॥ (చివరి పదమునకు కర్ణికా అని సం॥).

1233. **మేఁడియము. (చెక్కడపు జుమికీయంచు పనితరము.)**

(ఆం): మేఁడియము - మేఁడెము.

1239. **పిందె. (రత్నాలపోఁగులలోనగు వానియందు జవచుట్టు నేర్పఱచెడు తదవయవవిశేషము.)**

(ఆం): పిందె - పిందియ.

1240. **ముక్కఱ (ముక్కుసొమ్ము.)**

(ఆం): ముక్కఱ - ముంగఱ.

1241. **ముక్కఱలోని విశేషములు**

(ఆం): నత్తు - బులాకి - బేసరి - మొ॥.

1242. **మెడనంటుకొన్న సొమ్ములు. కంటె మొదలయినవి**

(సం): గ్రైవేయకం - (పా) గ్రైవేయం - గ్రైవం - న॥ కంఠభూషా - స్త్రీ॥.

(ఆం): కుతికంటు - మెడనూలు - నానుతీఁగె - కంటసరి - కంటె - కంటియ. (ఇవి కంఠభూషా విశేషమని ఆం - భా. కంఠభూషా విశేషములని ల-నా).

1243. ఇంకను తద్విశేషములు

(ఆం): పుంజాలదండ - మల్లెమొగ్గలు - సరడు - అడ్డిగలు - బ॥ అడ్డా - అడుడు-ఉత్తండము-ఉత్తండాలు- బ॥కట్టాణిగుండు - గోదుమపూసలు - బిరికి - గోళ్లకుతికంటు - తరగతిగుండ్లు - తీఁగ - తీఁగె- తీఁగియ - తీవ- తీవె - తీవియ - నాగపడగలదండ - నాను - నానుక్రోవి - పట్టెడ - పలకసరి - పలుకసరి.

1244. మంగళసూత్రము తాళిబొట్టు

(సం): ఉత్సాహః - సూత్రతంతుః - పు॥ సౌగతికం - సౌకతికం - న॥.
(ఆం): పుస్తె - తాలి - తాలిబొట్టు - బొట్టుదారము.

1245. బొట్టు (పుస్తెయందలి చిన్నబంగరు గిన్నెలు.)

(ఆం): బొట్టు - మినకు - తాలిబొట్టు.

1246, మూసిక (మంగళ సూత్రమందు తాలిబొట్టుకు ఈవలావల గ్రుచ్చి కట్టుకొనెడు నానుక్రోవి.)

(ఆం): మూసిక.

1247. గొలుసు (మెడయందు వ్రేలుచున్నపేరులు.)

(సం): లంబనం - న॥ లలంతికా - స్త్రీ॥.
(ఆం): గొలుసు - పదకము - పతకము - వై॥ తాళి - నేవళము - నేవలము - నేవడము - నేహరము - లంబెస - సరిపెన - సరపణి - సరిపణి - సరిపెణ- బేసరి-లొంబ్బె - జింజిరి.

1248. చిలుకతాళి. మీద నిరుప్రక్కల చిలుకరూపేర్పఱచిన పతకము.)

(ఆం): చిలుకతాళి.

1249. టీకా. (పదకవిశేషము.)

(ఆం): టీకా - దే॥.

1250. రత్నస్థాపితమైన పదకపుబిళ్ల

(సం): నిష్కః - పదకః - పు॥.

1251. దండ (బంగారుచేతఁజేయఁబడిన పేరులు. కాసులపేరు సవరములదండ మొదలైయినవి.)

(సం): ప్రాలంబికా - యష్టిః - స్త్రీ॥ సరః - పు॥.
(ఆం): తావడము - తావళము - దండ - క్రోవ - సరి - చేరు - పేరు - సోఁగు సరిగ - సరిగె - వడము.

1252. ముత్యములచేతఁ జేయఁబడిన పేరు

(సం) : ఉరసూత్రికా - స్త్రీ॥.

1153. మణులు గ్రుచ్చిన హారము. నేవడము

(అం) : నేవళము - (రూ) నేహారము - నేవడము.

1254. మణులు ముత్తెములు కూర్చినహారము

(సం) : మణిసోపానః - పు॥.

1255. బన్నసరము (నానావిధములైన మణులు గ్రుచ్చినహారము.)

(అం) : బన్నసరము - (రూ) బన్నసరి.

1256. పేట (దండయందలి సరములు.)

(సం) : లతికా - సరికా - యష్టికా - దండికా - స్త్రీ॥.

(అం) : పేట - దే॥.

1257. హారము. ముత్త్యములదండ

(సం) : హారః - పు॥ ముక్తావళీ - స్త్రీ॥ సర్జాః - ఊ, స్త్రీ॥.

1258. చీరము (నలువది పూసలు గ్రుచ్చినసరము.)

(సం) : (చీరం - న॥). (అం) : చీరము - ॥ ఉత్తరిగ.

1259. నూరుసరములుగల ముత్యములదండ

(సం) : దేవచ్ఛందః - పు॥ సరికః.

1260. వేయిసరములుగలది

(సం) : ఇంద్రచ్ఛన్దః - పు॥.

1261. అయిదువందల సరములుగలది

(సం) : విజయచ్ఛన్దః - పు॥.

1262. నూటయెనిమిది పేటల ముత్యాలదండ

(సం) : హారః - పు॥.

1263. ముప్పదిరెండు సరముల ముత్యములదండ

(సం) : గుత్సః - (పా) గుచ్ఛః - పు॥.

1264. పదియాఱు సరములుగల ముత్యాలదండ

(సం) : గుత్సార్ధః - (పా) గుచ్ఛార్ధః - పు॥.

1265. నలువది సరముల ముత్యాలదండ

(సం) : గోస్తనః - గోపుచ్ఛః - పు॥.

1266. ఏబదినాలుగు సరముల ముత్యాలదండ

(సం) : అర్ధహారః - పు॥ రశ్మికలాపః.

1267. ఇఱువదినాలుగు సరముల ముత్యాలదండ

(సం) : మాణవకః - పు॥.

1268. ఇఱువదియేడు సరములు గలదండ

(సం): నక్షత్రమాలా - స్త్రీ॥.

1269. పదిరెండు పేరులుగలదండ

(సం): అర్ధమాణవః - పు॥.

1270. ఒంటిసరముగల హారము

(సం): ఏకావళీ - అనుకంఠీ - స్త్రీ॥.

1271. ఎనిమిదిసరములు గలహారము

(సం): మందరః - పు॥ అష్టయష్టికా - స్త్రీ॥.

1272. తరసూత్రము

(సం): సూత్రాలీ - గళమేఖలా - స్త్రీ॥.

1273. ముత్యాలహారపుపేట

(సం): దండకః - పు॥ యష్టిః - స్త్రీ॥ మౌక్తికయష్టికా - స్త్రీ॥.

1274. బంగారుగుండ్లు ముత్యములున్నుచేర్చి చేసినసరము

(సం): చాటుకారః - పు॥.

1275. బిగడల గొలుసు

(ఆం): ఈడుపులు.

1276. కట్లదండ (ఎడనెడ బంగారుకట్లు గుచ్చిన నల్లపూసల సర

(ఆం): కట్లదండ.

1277. సరములలోని విశేషములు

(ఆం): ఉత్తరిక - ముత్తండంబు - బన్నసరి - బన్నసరము - గుబ్బ
చీరము - తాళి - తాళీ - పదకము - ముత్తెసరము - ము
మెఱుఁగు - నల్లలు - బ॥.

1278. కంటె

(సం): కంధరా - కంఠికా - కంటీ - స్త్రీ॥ తోరణ - ॥.

(ఆం): కంటియ - (రూ) కంటె.

1279.. కొలికిముత్యము

(ఆం): మొగపుముత్యము.

1280. సూడిగము (ఆఁడువారి చేతిగాజులు.)

(సం): ఆవాపకః - పారిహార్యః - పు॥.

(ఆం): సూడిగము.

1281. కడియము

(సం): కటకః - పు॥ వలయః - పు॥ (నాలుగును కడియము పేళ్లని

(ఆం): కడెము - కడియము - బొద్దు - ఒత్తు - గాజు - సూడిగము -

బ॥ గోటు - ముంగాముురువు - గొలుసు - తోడా - పాటీలు - బ॥ పోఁచీలు - బ॥మురుగు - మురుడిగొలుసు.
(ఇవి పర్యాయపదములు కావు కరభూషణ విశేషములు).

1282. రాగిగాజు

(సం): కిట్టాలః - పు॥ తామ్రకీటకః.

1283. మౌక్తికాదులతోఁ గూడినకడియము

(సం): కంకణం - న్న॥ పుష్పకం - న॥ ప్రతిసరః - పు॥ కరభూషణం - న॥.
(అం): ముంగమురము - ముంగమురాము - ముంగామురము- ముంగామురుగు- ముంగమురారి - ముంగామురారి - ముంగయిమురారి.

1284. దానిచీల

(సం): వరకః - పు॥.

1285. బాహుపురి. తాయెత్తు

(సం): కేయూరం - అంగదం - న॥.
(అం): తాయెత్తు - తాయెతు - తాయిత్తు - తాత - జుబ్బ.

1286. వీరులు బిరుదుగా కట్టుకొనెడు తాయెత్తు

(అం): వీరతాయెత్తు - మి. గ్రా॥.

1287. బుజమునకుపిక్కకును పెట్టెడుసొమ్ము

(సం): ఖడతూః - పు॥.

1288. డోరము (చేతకట్టు కొనువ్రతసూత్రము.)

(అం): డోరము.

1289. కౌతుకము. (వివాహాదులయందు హస్తమునఁగట్టు కంకణము).

(సం): కౌతుకమ్ - న॥.

1290. బాజుబందు. (సందిటఁగట్టుకొనెడు భూషణవిశేషణము.)

(అం): బాజేబందు - వై॥.

1291. వంకి (స్త్రీలు సందిట ధరించు భూషావిశేషము.)

(అం): వంకీ.

1292. ఉంగరము

(సం): అంగుళీయకం - న॥ (ప) పు॥ ఊర్మికా - సీ॥ అంగుళీటః - కరారోటః - పు॥.
(అం): ఉంగరము - ఉంగ్రము - అంగురీయకము - (రూ) అంగుళీయకము - వై॥

1293. మణులుచెక్కిన ఉంగరము

(సం): వేదికా - సీ॥ పుష్పకమ్.

1294. అక్షరములతోఁగూడిన ముద్దుటుంగరము

(సం): అంగులిముద్రా - సీ॥ ముద్రా.

(ఆం) : ముద్దుటుంగరము - ముదుటుంగరము - ముద్దుటుంగ్రము - సికాయుంగ
రము)

1295. ఉంకుటుంగరము (వధూవరులు పెండ్లిచేసికొనుటకు పరస్పరము సమ్మ తిచిమార్చుకొనెడియుంగరము.)

(ఆం) : ఉంకుటుంగరము.

1296. బట్టువు (గుండ్రనియుంగరము.)

(ఆం) : బటువు.

1297. చూపుడుప్రేల వేసుకొనెడు యుంగరము. మెండెము

(ఆం) : మెండియము - మెండెము.

1298. దబ్బ యుంగరము. (పవిత్రపుముడివలె బంగారముతోఁజేసిన యుంగరము)

(ఆం) : దబ్బయుంగరము.

1299. మిద్దె (ఉంగరముమీఁది దిమ్మెవలె నేర్పఱచెడు తదవయవిశేషము.)

(ఆం) : మిద్దె.

1300. టాకు (ఉంగరము మొదలగునవి జాఱిపోకుండ బంగారములోనగు వానితోఁజేసి వేసికొనెడు సన్నని సాదాఉంగరము.)

(ఆం) : టాకు.

1301. ఉంగరమునకుఁ బొదగెడు విశాలమగు మణివిశేషము కురుప

(ఆం) : కురుప.

1302. మొహరీ (ముప్పదిచిన్నముల యెత్తు బంగారముద్రిక.)

(ఆం) : మొహరీ - మొహురీ - మోహరీ.

1303. స్త్రీలయొక్క మొలనూళ్లు

(సం) : వస్నసం - న॥ కటిభూషా - స్త్రీ॥.

1304. ఒడ్డాణము (ఒక్కసరముగల మొలనూలు.)

(సం) : కాంచీ - శక్వరీ - స్త్రీ॥.

(ఆం) : ఒడ్డాణము - ఒడ్డణము - ఒడికట్టు - పడదల.

1305. మూఁడుసరములుగలది

(సం) : సారసనం - న॥.

(ఆం) : కాసెకోఁక - దట్టి - దట్టీ - పేటి - (యా) పేటీ - నడికట్టు - (చివరి శబ్దము మగవారు బిగువునకై నడుమునఁ గట్టుకొనెడు కట్టు. అని శ. రము.)

1306. వరుసగా ఏఁడు సరములు గలదియు (౧). ఎనిమిది సరములు గలదియు (౨) పదునాఱు సరములు గలదియు (౩) ఇఱువదియైదు సరములు గలదియు (౪).

(సం) : (౧) సప్తకీ - స్త్రీ॥ (౨) మేఖలా - స్త్రీ॥ (౩) రశనా - (పా) రసనా - స్త్రీ॥
(౪) కలాపః - పు॥.

1307. మొలనూలు

(సం) : కటిసూత్రం - న॥ ధటినీ - స్త్రీ॥.

(అం) : మొలనూలు - మొలకట్టు - ఒడిదారము - కమరు - కమ్మరు - తీఁగ - తీఁగె - తీఁగియ - తీఁవ - తీఁవె - తీవియ.

(ఇందు తొలిది తప్ప కడమవి స్త్రీవి.)

1308. మొలత్రాడు (పురుషుని మొలనూలు.)

(సం) : శృంఖలం - త్రి॥ మానసూత్రం - కటిసూత్రం.

(అం) : గోవమొలత్రాడు - మొలత్రాడు.

1309. పాలెలు (బిడ్డల మొలత్రాటియందలి వెండిబంగారముల బిళ్లలు.)

(అం) : పాలెలు - బ॥.

1310. నడుమునకుఁగట్టు గొలుసు

(సం). చిత్రికా - స్త్రీ॥.

1311. గునామొలనూలు. (బిడ్డలు కట్టుకొనెడి కటిసూత్ర విశేషము)

(అం) : గునామొలనూలు.

1312. కాలికడియము

(సం) : అందుకః - పాదకటకః - పు॥.

1313. అందె

(సం) : పాదాంగదం - న॥ తులాకోటిః - స్త్రీ॥ మంజీరః - పు॥ నూపురః - పు॥ హంసకః-పాదకటకః - పు॥.

(ఇచ్చట కొందరు తొలిరెండు పెండేరము పేళ్లనియు, చివరరెండు కాలిసొమ్ముపేళ్లనియు నుడువుదురు.) శింశుమారః - పు॥ (అందుకః - ॥)

(అం) : అందె - అందియ - వై॥.

1314. (గండపెండారము (శూరులు బిరుదుగ కాలను ధరించెడియందియ.)

(అం) : పెండెరము - పెండేరము - పెండారము - పెండరము - పెండియము - పెండెము - గండపెండెరము - గండపెండారము - పాగడము - పాడగము - పాడహాము.

1315. పాడిగము (గండపెండేరములోని భేదము.)

(అం) : పాడిగము.

1316. వీరమద్దెలు (శత్రువీరులపేళ్లను జెక్కి-వీరులు బిరుదుగా కాలధరించెడు భూషణము.)

(సం) : (వీరమర్ధాః - పు. బ॥ వీరమధ్యమాః -) వీరముద్రికా - స్త్రీ॥.

(అం) : వీరమద్దియలు - వీరమద్దెలు - వీరముద్దియలు - (రూ) వీరముద్దెలు - బ॥

1317. తోడా. (కాలికివేసికొనుబిరుదు)

(అం) : తోడా.

1318. వీరతాయెతు (వీరులు బిరుదుగా కట్టుకొనెడుతాయెత్తు.)
(అం): వీరతాయెతు - మి. గ్రా॥.

1319. గజ్జెగొలుసులు
(అం): గజ్జెగొలుసు - పాఁజేబులు - బ॥.

1320. చిఱుగంటలు. గజ్జెగొలుసు
(సం): కింకిణీ - క్షుద్రఘంటికా - సీ॥ - ఘర్ఘరికా - సీ॥ ఝుంఝుణీ.
(అం): బరుజూ - బురుజ - బురజ - మువ్వ - మూవ - చిఱుగంట - గజ్జె - గజ్జియ.

1321. గజ్జెలలోనిభేదము
(అం): జంగియ - జంగె.

1322. గంట
(సం): ఘంటా - సీ॥ (అం): గంట.

1323. స్త్రీలుకాలివ్రేలికిఁబెట్టుకొను చుట్టు మొదలైనవి
(అం): చుట్టు - మట్టె - మట్టియ - బిబ్బిలికాయ - పిల్లాణి - పిల్లాఁడి - గిటిపి ల్లాఁడి - (ఇది స్త్రీలు కాలధరించెడి మూడవవ్రేలి పిల్లాణి)చిటిబొద్దు - చిటి కినబొద్దు - చిటికెనబొద్దు.

1324. మగవానికాలిరెండవ వ్రేలిమించె
(అం): మట్టె - మట్టియ - మెట్టె - మెట్టియ - మించు.

1325. గొడుగుమెట్టెలు (వాటుముపెట్టి ఓరలుసన్నగాఁ దీర్చినవెడలువు మెట్టెలు)
(అం): గొడుగుమెట్టెలు - బ॥.

1326. పేర్మించె (మట్టెలనీవలరానీనిత్రాడు.)
(అం): పేర్మించు - కాలిటాకు - తాకు.

1327. అంగబిల్ల (ఆఁడుపడుచే మొలనుఁగట్టెడు వెండిబంగారములబిల్ల.)
(అం): అంగబిల్ల.

1328. కెంపుతోఁజేసినపని. కుచ్చె
(అం): కుచ్చె.

1329. తూము (నగలమోపు నందలిరంధ్రము.)
(అం): తూము.

1330. గణెము (వేషధారులు ధరించెడులక్కసొమ్ము.)
(అం): గణెము.

1331. జీర్ణమైన ఆభరణాదికము
(సం): లాటః.

1332. వస్త్రమునకు కారణములునాలుగు
(సం): త్వక్ - చ్, సీ॥ ఫలం - న॥ క్రిమిః - రోమ - న్, న॥.
(ముందు చెప్పఁగల వాల్కాది శబ్దములు త్రి॥).

(ఆం): నార - కాయ - పురుగు - వెంద్రుకలు.

1333. నారచీర

(సం): వాల్కం - క్షౌమం - త్రి॥ చోలకం - చీరం - న॥ వల్కలః - పు॥ చత

(ఆం): నారచీర - పొత్తిచీర - పొత్తి - ఏసె - నారలు.

1334. నారమడి (ఒకదినుసునారతోసేసిన మడివస్త్రము.)

(సం): (క్షౌమం - ॥). (ఆం): నారమడి - ముకుటము - ముకుక్క

1335. ముంగాముచీర (నారచీరలోనిభేదము ఆఁడువారు కట్టుకొనున

(సం): ముంగాముచీర - ముంగాముర ము - ముంగముర ము - ముంగాము

1336. నూలుచీరా

(సం): పాలం - కార్పాసం - బాదరం - త్రి॥.

1337. పట్టు (పురుగులచేతనైన బుఱ్ఱలనూలుచేత జేయఁబడిన పట్టుచీ మొదలగునది.)

(సం): కౌశేయం - త్రి॥.

(ఆం): పట్టుది.

1338. సాలువ (మృగరోగములచేత చేయఁబడిన శాలువలు మొదలైన

(సం): రాంకవం - త్రి॥. (ఆం): సాలువ - సాలు - సేలు-బనాతు-

1339. క్రొత్తచీర

(సం): అనాహతం - నిష్ప్రవాణి - నిష్ప్రవణి - తంత్రకం - తంత్రవిము
త్రి॥ అహతం.

(ఆం): కారికము - కోరా.

1340. జివళి (అమ్మఁదగిన క్రొత్తవస్త్రము.)

(ఆం): జవళి:

1341. ఉదకఁబడిన వస్త్రములజంట

(సం): ఉద్గమనీయం - న॥.

1342. చేలువబట్ట

(సం): (ధౌతవస్త్రం - న॥).

(ఆం): చలువ - చలువబట్ట - పావడ - మడత - మడి - మడుఁగు - మణ
మడుపు - వెలిపము - వలిపము - వల్వము.

1343. ఉతికి ఉతకని సాధారణవస్త్రము

(సం): వరకమ్ - న॥.

1344. చేలువ (ఉదికవస్త్రము.)

(సం): చేలువ - (రూ) చేల్వ.

1345. తడిగుడ్డ

(సం): జలార్ద్రః - పు॥. (ఆం): తడుపంచె - పెర.

1346. **తుడిచెదుగుడ్డ**

(సం) : ఝిల్లికా – స్త్రీ॥.

1347. **తడియొత్తు (తడితుడుచుకొనుగుడ్డ.)**

(సం) : (ప్రోతాంశుకమ్ – న॥). (ఆం) : తడియొత్తు.

1348. **పిడప (పిడిచిన బట్ట)**

(సం) : పిడప.

1349. **ఉదికినపొత్తి చీరపట్టుచీర మొదలైనది**

(సం) : పత్రోర్ణం – న॥.

1350. **పరిశుద్ధవస్త్రము**

(సం) : మడుఁగు – మడ్గు – మడువు – మణువు – మణుఁగు.

1351. **గొప్పవెలగలచీర**

(సం) : మహాధనం – న॥. (దొడ్డ వెలగల వస్తువుల కన్నిటికిని పేరని కొందరు.)

1352. **దుప్పటము (వెలగల సన్నపాటి వెడల్పువస్త్రము.)**

(ఆం) : దుప్పటి – దుప్పటము – వై॥

1353. **ముప్పదింటికిఁగొన్నగుడ్డ**

(సం) : త్రిశతికః – పు॥.

1354. **ఒకదినుసు చీనివస్త్రము**

(సం) : చీనః – పు॥.

1355. **పట్టుచీర**

(సం)) : (పట్టాంశుకం – న॥) చీనః.

(ఆం) : పట్టుచీర – పట్టుపంచె.

1356. **జిలిబిలిచీ (చిన్నచిన్న మళ్లుగల సన్నని పట్టుచీర.)**

(ఆం) : జిలిబిలిచీర.

1357. **మాందాళి (పచ్చెపట్టుచీర.)**

(ఆం) : మాందాళి.

1358. **వెలిపట్టుచీర తెల్లని వలవయును**

(సం): క్షౌమం – (పా) క్షోమం-దుకూలం – న॥.

1359. **దసిరిపంచె (మొగ్గపట్టుపంచె.)**

(ఆం) : దసిరిపంచె.

1360. **తాపితా (మేలైనపట్టువస్త్రము.)**

(ఆం) : తాపిత – తాపితా.

1361. **బతిసీ (పట్టువస్త్రములోని భేదము**

(ఆం) : బతిసీ.

1362. కప్పుకొనుకోక

(సం) : నివీతం - ప్రావృతం - త్రి॥.

1363. పచ్చేడము (కట్టువస్త్రము.)

(ఆం) : పచ్చడము.

పరివట్టము (విష్ణుప్రసాదముగా గ్రహించి తలఁజుట్టుకొనుపట్టు.)

(ఆం) : పరివట్టము.

1365. పసుపుగుడ్డ (పెండ్లిలో వధూవరుల కిచ్చెడు వస్త్రము.)

(సం) : ఆనందపటః - పు॥ మధుపర్కం - న॥. (ఈ శబ్దమున కీయర్థము ఆం కోశములలోనున్నదిగాని సం॥ నిఘంటువులలోఁ గానరాదు.)

(ఆం) : పసుపుగుడ్డ.

1366. ధ్వజవస్త్రము

(సం) : పతాకా - స్త్రీ॥.

1367. కొడిగుడ్డ (తిరువాళ్లదినములలో విష్ణుధ్వజముల(గట్టుగుడ్డ.)

(ఆం): కొడిగుడ్డ.

1368. పొత్తి. (పసిబిడ్డలకుఁగప్పెడువస్త్రము. భుజశిరమందు వేసికొనుః

(ఆం) : పొత్తి- పొత్తియ - పొదురు - తడుపంచ - తడుపంచె - తడుపు.

1369. చింపి. (పాఁతవస్త్రము.)

(సం) : పటచ్చరం - జీర్ణవస్త్రం - న॥ సిచయః - పు॥.

(ఆం) : చింపి - చీలిక - అంపియ - అంపె - అఱ - ప్రాఁత - పాఁత - పీలిః మెదుగుడు.

1370. పేఁలిక (ఆ పాఁతవస్త్రములో వేరైన భాగము.)

(ఆం) : ప్రేఁలిక - పేఁలిక - పేలికె.

1371. పాఁతవస్త్రము

(ఆం) : (రూ) మెదుగు - కప్పడము.

1372. మాచిక (గుడ్డచింపికివేసి కుట్టెడు గుడ్డపేలిక.)

(ఆం): మాచిక - అతుకు - అదుకు - అత్తరు - అత్తరువు.

1373. వస్త్రఖండము

(ఆం) : బట్ట - గుడ్డ - గుండ.

1374. అతుకుల గుడ్డ

(సం) : చీరం - ఖండలమ్ - పు॥.

1375. తువాల. (చేతిగుడ్డ)

(ఆం) : తువాల - రేసుగుడ్డ.

1376. మాసినగుడ్డ

(సం) : (మలినవస్త్రం - న॥) వరాసీ - స్త్రీ॥.

(ఆం): మయిల - (రూ) మైల - మయిలకోక.

1377 నడిపాత. (కొంత పాతపడినది. గుడ్డ మొదలగునది)

(ఆం): (నడిపాత -).

1378. నడిపాత గుడ్డయు. (ఉతుకుటకు తడిపియుంచిన గుడ్డయు.)

(సం): వరకం - న॥.

1379. చినిఁగిన వస్త్రము

(సం): కర్పటః - నక్తకః - పు॥ కంథా - స్త్రీ॥ (చెమట మొదలైనవి తుడుచుక
చేతి తుండుగుడ్డ యని కొందరు. జీర్ణమై మాసిన చెరుపేలికయని కొం
తడిని తుడుచుగుడ్డయని కొందఱు.)

(ఆం): కప్పడము - వై॥.

1380. జెజ్జే. (మిక్కిలి చింపి)

(ఆం): జెజ్జె.

1381. ముడిబట్ట. (అంచుకమ్ములులేని వస్త్రము.)

(ఆం): ఱేకు - రేకు ముడిబట్ట.

1382. సెల్లా. (అంచుకమ్ములులేని తెల్లవస్త్రము.)

(సం): (శాటికా - స్త్రీ॥)

(ఆం): సెల్లా - సేలు - సాలువ - సాలు - పోరువ - జోమారు.

1383. రవపాళము. (మిక్కిలి సన్నపాటిసెల్లా)

(ఆం): రవపాళము - రవసెల్లా.

1384. గెంటెము. (జంటపోగులమున.)

(ఆం) గెంటెము - రెంటెము - రేఁటెము - గింటెము.

1385. పరకళాబట్ట. (తెల్లని నాజూకు బట్ట.)

(ఆం): పరకళాబట్ట - వై॥.

1386. పొత్తిక. (మెత్తని సన్నని వస్త్రము.)

